# సూర్య

స్వేచ్ఛ దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 4 | అక్టోబర్ | 2024 | పేజీలు : 20




## నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

అంగ రంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు

బాలా త్రిపుర సుందరిగా సుందరిగా శ్రీ భద్రకాళి అమ్మవారు

2 లో



# కేటీఆర్ విషయంలో వెనక్కి తగ్గేది లేదు



# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## మంత్రి సీతక్క

పర్వతగిరి ( అక్టోబర్ 4) సూర్య న్యూస్ : రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం పర్వతగిరి మండలంలో పలు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలకు పలు గ్రామాలకు విచ్చేసి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారంగా ఏకకాలంలో రుణ మాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి మిగతా 2లో..



రెచ్చగొట్టే వ్యాఖ్యలు నన్ను చాలా బాధపెట్టాయి

నాకు ఎవరి మీద వ్యక్తిగత ద్వేషం కోపం లేదు

అనుకోకుండా సినీ ప్రముఖుల పై మాట్లాడాను

నాగార్జున కుటుంబంతో ఏలాంటి బేదాభిప్రాయం లేదు

భావోద్వేగంతో మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకుంటున్న

మంత్రి కొండా సురేఖ

వరంగల్ ప్రతినిధి అక్టోబర్ 3 సూర్య : కల్వకుంట్ల తారకరామారావు నాపై చేసిన అనుచిత వాఖ్యల వలన నేను సమంత నాగచైతన్యల వ్యక్తిగత కుటుంబం పై, మరి కొంత మంది సిని ప్రముఖులపై మిగతా 2లో..






## కుప్పకూలిన వేదిక

కాంగ్రెస్ మహిళా నేత ఝాన్సీరెడ్డికి గాయాలు

నటి ప్రియాంక మోహన్‌కు స్వల్ప గాయాలు

కాసం షాపింగ్ ప్రారంభోత్సవంలో అపశృతి

తొర్రూర్ పట్టణంలో ఘటన

2 లో






### కేటిఆర్ విషయంలో

## వెనక్కి తగ్గేది లేదు




మొదటి పేజీ తరువాయి..

మాట్లాడావల్సి వచ్చిందని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గతంలో కేటిఆర్ ఫోన్ ట్యాపింగ్ చేసి సిని ప్రముఖుల వ్యక్తిగత విషయాలు విని గతంలో వ్యవహరించిన తీరు, మహిళలను చులకనగా చూసిన విధానాన్ని బట్టి ఆ కోణంలో అతని క్యారెక్టర్ గురించి విమర్శలు చేశానన్నారు. ఆ సందర్భంలో నాకు ఇంకెవరిపైన ద్వేషంగాని, కోపంగాని లేదని మంత్రి తెలిపారు. భావోద్వేగంతో అనుకోకుండా ఆ సందర్భంలో నాగార్జున కుటుంబం గురించి, మరికొంత మంది సిని ప్రముఖుల గురించి మాట్లాడడం జరిగిందని అన్నారు. ఆ కుటుంబం ట్వీట్ చూసిన తర్వాత నేను చాలా బాధపడ్డానని తెలిపి నేను ఏ విషయంలోనైతే బాధపడుతున్నానో ఆ విషయంలో నేను ఇంకొకరిని నొప్పించానని తెలిసి రాత్రి నా వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటూ ట్వీట్ చేశానని అని మంత్రి సురేఖ తెలిపారు. నాకు జరిగిన అవమానం, బాధ ఇంకొకరికి జరగకూడదని భేషరతుగా నా వ్యాఖ్యలు వెనక్కి తీసుకున్నాను. కాని కేటీఆర్ విషయంలో తగ్గేదే లేదని నా విషయంలో కేటిఅర్ క్షమాపణ చెప్పి తీరాల్సిందే నని అన్నారు. కాని తను క్షమాపణ చెప్పకుండా నన్నే క్షమాపణ చెప్పాలనడం దొంగే దొంగ అన్నట్లుందని మంత్రి సురేఖ విలేకరుల సమావేశం లో కేటిఅర్ ను విమర్శించారు.

## నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ, అక్టోబర్ 03, మేజర్ న్యూస్: శ్రీ భద్రకాళి దేవి శరన్నవ రాత్ర మహోత్సవాలు గురువారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారం భించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతు లను కార్యనిర్వహణాధికారి శేషు భారతి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.శ్రీ భద్రకాళ దేవి శరన్నవరాత్ర మ హోత్సవాలు అంగ రంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.

బాలా త్రిపుర సుందరిగా అమ్మవారు. ...



అమ్మ వారిని బాలా త్రిపు ర సుందరిగా అలంకరించి పూజారాధానలు నిర్వహించారు. అమ్మ వారిని ఉదయం వృష భ వాహన సేవ, సాయం కాలం మృగవాహన సేవ మీద ఊరేగించారు. వృషభ వాహన సేవ మీద ఊరేగు తున్న అమ్మ వారిని దర్శించడం వల్ల చంచలత్వాన్ని వీడి మనస్సు సాధనలో నిమగ్నమై సాధకుడి సాధన సక్రమంగా సాగుతుం దని భద్రకాళి శేషు తెలిపారు. బాలా త్రిపుర సుందరి అలంకా రంలో ఉన్న అమ్మవారిని దర్శించి న భక్తులకు కుండలిని శక్తి జాగృతమై సాధనకు ఆటంకం కలిగిస్తున్న అసూరి శక్తులను దూరం చేస్తుందని కుండలిని శక్తి జాగృతమైన సాధకులకు సకలార్ధసిద్ది కలుగు తుందని ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు.

### రైతుల సంక్షేమమే కాంగ్రెస్

# ప్రభుత్వ ధ్యేయం



మొదటి పేజీ తరువాయి..

రైతుకు రుణ మాఫీ చేసి తీరుతామని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు అన్నారు. పర్వతగిరి మండలం చౌటపల్లి సొసైటీ పరిదిలో 60 లక్షలతో నిర్మించిన గోదాం లను, ఒక కోటి నలభై లక్షల రూపాయలతో నిర్మించిన సొసైటీ భవన కార్యాల యాలను మరియు దాదాపు 13 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి వర్యులు దనసరి సీతక్క ,వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో కలిసి టేస్కాబ్ చైర్మన్ రవీందర్ రావు ప్రారంభోత్సవ మరియు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సహాసోపేతమైన నిర్ణయం తీసుకునీ రైతులందరికీ ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగింది .ప్రజల ఆశీస్సులతో అధికారంలో వచ్చాక 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన మాట కట్టుబడి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ చేసినట్టు చెప్పారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేయడం ఇది మొదటిసారి సాంకేతిక కారణాలతో రుణమాఫీ కొంతమేరకు ఆగడం జరిగింది . ఆధార్ కార్డు తప్పులు బ్యాంకు వివరాలు సరిగా లేని కారణాలతో సాంకేతిక ఇబ్బందులు ఏర్పడ్డాయి. సాంకేతిక కారణాలతో రుణమాఫీ ఆగిపోయిన రైతులకు రుణమాఫీ చేసే బాధ్యత ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది . ఇది రైతు ప్రభుత్వం రైతుల క్షేమం కోరే ప్రభుత్వం అని తెలిపారు. కార్యక్రమంలో ఆయిల్ సీడ్



కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి,కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి,జిల్లా డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జాయింట్ కలెక్టర్ సంధ్య రాణి,డిసిఓ నిరజ,సొసైటీ చైర్మన్లు గొర్రె దేవేందర్,మనోజ్ గౌడ్, రాజేష్ ఖన్నా, సొసైటీడైరెక్టర్లు, జిల్లా,మండల నాయకులు, పిన్నింటి అనిల్ రావు జాటోత్ శ్రీనివాస్ నాయక్ సునీల్ రావు మరియు మండల అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## కుప్పకూలిన వేదిక



తొర్రుర్, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా తొర్రూరు లో గురువారం ఓ షాపింగ్ మాల్ నూతన ప్రారంభోత్సవంలో అప శృతి చోటు చేసుకుంది. వేదిక కుప్పకూలటం తో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి అత్త,నియోజకవర్గ ఇంచార్జి ,కాంగ్రెస్ మహిళా నేత హనుమాండ్ల ఝూన్సీరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో షాపింగ్ మహల్ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్య అతిధిగా సినీనటి ప్రియాంక మోహన్, కాంగ్రెస్ మహిళా నేత,నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝూ న్సీరెడ్డి లు కాసం షాపింగ్ ముందు ఏర్పాటు చేసిన వేదికపైకి చేరుకొని ప్రజలకు వారు అభివాదం చేస్తున్న క్రమంలో వేదికపై చాలా మంది చేరుకోవడంతో బ్యాలెన్స్ తప్పి వేదిక కుప్ప కూలిపోయింది. ఈ ఘటనలో




ఝూన్సీరెడ్డి గాయపడ్డారు. వెంటనే అప్రమత్తమైన ఆమె అనుచరులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెను ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఎడమ కాలు విరిగినట్లు స్థానిక నాయకుల సమాచారం. ఝూన్సీ రెడ్డికి జరిగిన ప్రమాదంపై ఆమె అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సినీనటి స్వల్ప గాయాలతో ప్రమాదం నుండి తప్పించుకుంది. ముఖ్య అతిధులను పిలిచి నిర్వహకుల నిర్లక్ష్యం తో వేదిక కూలి గాయాలు కావడంతో అభిమానులు ఆవేదనలో ఉన్నారు.



## విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ క్రైం అక్టోబర్ 3 సూర్య న్యూస్ : పోలీస్ అధికారులు అప్పగించిన పనుల్లో రాణించాలంటే వృత్తిలో నైపుణ్యం సాధించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ప్రారంభించారు. జోనల్ పరిధిలో వరంగల్ కమిషనరేట్, ఖమ్మం, మహబూబాబాద్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొంటున్న డ్యూటీ మీట్ పోటీలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ డ్యూటీ మీట్ నందు పోలీస్ అధికారులు నిరంతరం నిర్వహించే విధులకు సంబంధించి అధికారులు, సిబ్బందికి డ్యూటీ మీట్ ద్వారా తమ ప్రతిభ కనబర్చడం జరుగుతుంది. ఇందులో భాగంగా కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్,హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్,, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటో వీడియో గ్రాఫీ విభాగాల్లో పోటీలను నిర్వహించ బడుతాయి. ఈ పోటీల్లో విభాగాల వారిగా రాణించిన ఇద్దరి చొప్పున ఈ నెలలో హైదరాబాద్లో నిర్వహించబడే రాష్ట్ర స్థాయి ప్రథమ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలకు ఎంపిక చేయబడుతుంది. పోలీస్ అధికారులు వృత్తినైపుణ్యం సాధించడం ద్వారా, నేరస్థులను త్వరితగతిన గుర్తించడంతో పాటు, ప్రజలకు సత్వరమే న్యాయం అందించగలమని తెలిపారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి రవితో పాటు, జోన్లుకు చెందిన ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గాదేవి విగ్రహం కి పూలమాల వేసిన కే ఆర్ నాగరాజు



పర్వతగిరి (అక్టోబర్3 ) సూర్య న్యూస్: పర్వ తగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం దుర్గాదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తారు దీనిలో క్రమంగా గురువారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దర్శించుకుని దుర్గాదేవి విగ్రహానికి పూలమాల వేశారు ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు ఆ తదుపరి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నాగరాజుని శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు

# ధాన్యం సేకరణ ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి




### ధాన్యం కొనుగోలు పై ఉమ్మడి నోడల్ అధికారులు పర్యవేక్షణ చేయండి

### డిఎస్సి అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కు అన్ని ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్లు ను ఆదేశించిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి

వరంగల్ ప్రతినిధి అక్టోబర్ 3 సూర్య: హైదరాబాద్ సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం రోజున రాష్ట్ర పౌర సరఫరాలు శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి వానాకాలం ధాన్యం కొనుగోలుకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 60.73 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగిందని,1.47 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉన్నదని 7 వేలకు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉన్నట్లు తెలిపారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ధాన్యం సేకరణ కోసం ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం కొనుగోలు కేంద్రాల పెంపు కోసం ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి 500 బోనస్ ఇస్తుందని కాబట్టి సన్న రకం,దొడ్డు రకాలకు వేరు వేరు కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి క్రమ సంఖ్య కేటాయించాలని పేర్కొన్నారు. క్రమ సంఖ్య కేటాయించడం వల్ల ఎక్కడైనా అవకతవకలు జరిగితే సులువుగా గుర్తించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.దొడ్డు రకాలను సన్న రకాల్లో కలపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.గన్ని బ్యాగులపై కొనుగోలు కేంద్రాల సీరియల్ నెంబర్స్ తప్పని సరిగా వ్రాయాలని ఆదేశించారు. ఏదేని తప్పు జరిగితే గుర్తించడానికి అనువుగా ఉంటుందని తదుపరి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. తరుగు,తాలు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర స్థాయిలోను, అన్ని కలెక్టర్ కార్యాలయాల్లోను24 గంటల పని చేయు విధంగా కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.సన్న రకం ధాన్యానికి 500 బోనస్ ఇస్తున్నందున పక్క రాష్ట్రాల నుండి ధాన్యం వచ్చే అవకాశం ఉందని అంతర్రాష్ట్ర చెక్ పోస్టు లు ఏర్పాటు చేసి పటిష్ఠ తనిఖీలు చేపట్టాలని అన్నారు.వ్యవసాయ, పౌర సరఫరాల అధికారులను సమన్వయం చేయాలని అన్నారు.జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ టీములు ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. వాతావరణ సమాచారం 6 గంటల ముందే రైతులకు తెలియజేయాలని అన్నారు.

#### పండుగా లోపే టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

62 వేల టీచర్ల భర్తీకి అన్ని జిల్లా లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగుతుందని ఈ నెల 5 వరకు వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. దసరా పండుగకు ముందే అక్టోబర్ 9 2024 వ తేదీన ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు జారీ చేస్తామని అన్నారు. సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కు ఇంకా 2 రోజులు మాత్రమే సమయం ఉన్నందున వేగవంతం చేయాలని అన్నారు.ఈ ప్రక్రియను 10 ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ఏదేని సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, కలెక్టర్ లు మంచిగా పని చేసి అటు రైతులకు,ఇటు డీఎస్సీ అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చేస్తే రాష్ట్రానికి మంచి పేరు వస్తుందని ఆయన స్పష్టం చేశారు.

#### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల పైన ముఖ్యమంత్రి ఆదేశాలు, సూచనల తూచ తప్పకుండా పాటిస్తూ,ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ప్రభుత్వ నిర్దేశించిన నియమనిబంధనలు పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ ఎంపిక కోసం అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియ పక్కాగా జరగాలి

### అభ్యర్థులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో పరిశీలన కేంద్రానికి రావాలి

### ధ్రువీకరణ పత్రాల పరిశీలన కార్యక్రమం వేగవంతంగా జరగాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ అర్బన్, అక్టోబర్ 03, మేజర్ న్యూస్: డి.ఎస్సి 2024 లో అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియ పక్కాగా వేగ వంతం గా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు. డి.ఎస్సి 2024 లో అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన కార్యక్రమం స్థానిక జిల్లా కేంద్రంలోని ప్రిస్టన్ హై స్కూల్ ల్లో నిర్వహించగా గురువారం కలెక్టర్ స్వయంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ నియామక ప్రక్రియకు సంబంధించి అర్హత సాధించిన అభ్యర్థుల ధృవీకరణ పత్రాల పరిశీలన పక్కాగా చేపట్టాలన్నారు. క్వాలిఫై అయిన అభ్యర్థులతో కలెక్టర్ మాట్లాడారు. కౌంటర్లను పరిశీలిస్తూ తగు సూచనలు ఇచ్చారు. ధ్రువీకరణ పత్రాల పరిశీలన కొరకు చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి ని అడిగి తెలుసుకున్నారు. ఎస్.ఏ.(స్కూల్ అసిస్టెంట్లు)లకు రెండు కౌంటర్లు, ఎస్.జి.టి. సెకండరీ గ్రేడ్ టీచర్లు లకు ఒకటి, తెలుగు, హిందీ పండిట్ లకు ఒకటి, మరొకటి పి.ఈ.టి.లకు కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు డీఈవో వివరించారు. గురువారం మొత్తం 514 మంది అభ్యర్థులకు గాను 422 మంది అభ్యర్థుల ధ్రువ పత్రాల పరిశీలన పూర్తి అయిందని, మిగతా వారు శుక్రవారం హాజరు కావచ్చని డీఈవో తెలిపారు. కలెక్టర్ వెంట ఉమ్మడి వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల పరిశీలకులు విజయ లక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, విద్యా శాఖ అధికారులు శ్రీధర్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.





# సర్వే వివరాలు పక్కాగా నమోదు చేయాలి

### పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా జిల్లా లో ఎంపిక చేసిన కుటుంబాలలో జరుగుతున్న సర్వే తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్

జనగామ అర్బన్, అక్టోబర్ 03, మేజర్ న్యూస్: అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రభుత్వం జారీ చేయనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం జరుగుతున్న సర్వే పూర్తి స్థాయిలో పక్కాగా జరగాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంపిక చేసిన



కుటుంబాలలో 7 వ తేదీ వరకు జరిగే డిజిటల్ కార్డు జారీ ప్రక్రియ కి సంబందించిన సర్వే ను జనగామ మున్సిపాలిటీ పరిధిలో ని 24 వ వార్డు లో , అలాగే స్టేషన్ ఘనపూర్ మండలం కి సంబందించి కన్నాయిపల్లి లో




కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న అధికారులతో మాట్లాడుతూ కుటుంబంలో ఉన్న వ్యక్తుల పేరు, జెండర్, పుట్టిన తేదీ, వయసు, కుటుంబ పెద్దతో ఉన్న సంబంధం, ఆధార్ నంబర్, అడ్రస్ తదితర వివరాలన్నీ పక్కాగా, ఏ ఒక్కటి మిస్ కాకుండా నమోదు చేయాలన్నారు.



ప్రతిరోజు కనీసం 50 కుటుంబాలలో సర్వే అయ్యేలా చూడాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీత గడువులోగా సర్వే పూర్తి కావాలన్నారు. అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ జనగాం మండలం లోని పెద్దతండా లో జరుగుతున్న సర్వే పాలకుర్తి మండలం రాఘవాపురం లో సర్వే తీరును అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే చేస్తున్న బృందాల వారికి తగు సూచనలను ఇచ్చారు.కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్, సంబంధిత తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

## శైలపుత్రి అలంకారంలో భ్రమరాంబిక దేవి అమ్మవారు

అయినవోలు మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్( 3 ) హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని అతి పురాతనమైన కాకతీయుల కాలంలో కొలువైయున్న శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన నందు ఉప దేవాలయమైన శ్రీ భ్రమరాంబిక అమ్మవారి దేవాలయంలో శ్రీ భ్రమరాంబిక అమ్మవారు శైలపుత్రి అలంకారము లో భక్తులకు దర్శనం ఇవ్వడం



జరిగింది. ఉదయం 4-00 లకు సుప్రభాతసేవ, విఘ్నేశ్వరపూజ, శైవశుద్ధి పుణ్యాహవాచనము, పంచగవ్యప్రాశన, ఋత్విక్ వరుణ దీక్షాదారణ, ఆఖండదీపారాదన త్రిశూలపూజ, అంకురారోపణ, మంటపారాధన, ప్రధాన కలశస్థాపన, అమ్మవారి నవ కలశస్నపన సుగందపరిమళ ద్రవ్యాభిషేకం నవరాత్రి వ్రతారంభం, నిత్యాహ్నికం, మహానైవెద్యము, నీరాజన మంత్రపుష్ప తీర్థప్రసాద వితరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు,ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణ విక్రాంత్ వినాయక జోషి అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ పాతర్లపాటి నరేష్ శర్మ నందనం మధు శర్మ దేవాలయ జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్,అర్చకుడు ఉప్పుల శ్రీనివాస్ తోపాటు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

## దుర్గామాతకు ఘనంగా పూజలు

గీసుగొండ అక్టోబర్3 మేజర్ న్యూస్ (సూర్య): నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత ఘనంగా పూజలందుకుంటోంది. ఈమేరకు గురువారం ఎలుకుర్తి హవేలీలో ఏర్పాటు



చేసిన అమ్మవారు బాలా త్రిపుర సుందరి అవతారంలో దర్శనం ఇచ్చారు.ఆలయ అర్చకులు భాగవతుల మోహన్ శర్మచే ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లవాడ యూత్ అసోసియేషన్ సభ్యులు,గ్రామ ప్రజాప్రతినిధులు, భవాని మాతా స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగా క్షేత్రస్థాయిలో డిజిటల్ సర్వే నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ డిజిటల్ సర్వేను పరిశీలించిన కలెక్టర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్3,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని రజాల్ పెట్, సలార్ తండ, లలో జరుగుతున్న డిజిటల్ ఫ్యామిలీ సర్వే ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పరిశీలించారు. మహబూబాబాద్ పట్టణం రజాల్ పెట్, సలార్ తండా, దంతాలపల్లి





రామవరం, మరిపెడ పట్టణం,14, వార్డు, లలో డిజిటల్ సర్వే జరుగుతుంది, ఇంటింటికి తిరిగి ప్రత్యేక బృందాలు సర్వే నిర్వహించడం జరుగుతుందని, ఒకరికి ఒక డిజిటల్ ఐడి, మొత్తం ఫ్యామిలీ కి డిజిటల్ ఐడి, ద్వారా పూర్తిగా డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం పక్కాగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారులను ,ప్రత్యేక బృందాలను కలెక్టర్ ఆదేశించారు. మహబూబాబాద్ పట్టణంలో జరిగిన సర్వే లో స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## మహిళలపై అత్యాచారాలను ఖండించాలి: డా. పల్లెపాడు దామోదర్

ఆత్మకూర్ అక్టోబర్ 03 ,(సూర్య న్యూస్): సమాజంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ముక్త కంఠంగా ఖండించాలని డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. గురువారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్వర్ణ భారతి మహిళా సమాఖ్య సభ్యులకు లింగాదారిత హింస నివారణ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డా. పల్లెపాడు దామోదర్ ముఖ్య అతిది గా పాల్కొని మాట్లాడుతూగు మహిళలపై జరుగుతున్న హింసలను ప్రతిఒక్కరు కందించాలని, మహిళలు ఆడపిల్లలపై హింసను నివారించేందుకు సంఘాటీత కృషి చేయాలనీ అన్నారు, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం పటిష్టమైన చెర్యలు తీసుకోవాలి అన్నారు. జాతీయ నేర పరిశోదనా ఘనంకాల ప్రకారం మహిళలపై హింసలు గత ఐదు సంవత్సరాలు నుండి మూడు రేట్లు పరిగిందని, ప్రతి ముగ్గురు మహిళలో ఇద్దరు హింసకు గురవుతున్నారని, ప్రతి 13 నిముషాలకు ఒక్క వరకట్నాపు హత్య జరుగుతుంది అని అన్నారు. ప్రతి మహిళా మహిళా రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకొని మహిళలపై జరుగుతున్న హింసలను నివారించుకోవాలని అన్నారు. మహిళలకు ఆడపిల్లలకు హింసారహిత సమాజాన్ని నిర్మించడంకోసం ప్రభుత్వ సహకార సంస్థల అనుసంధానం తో సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆత్మకూర్ సెర్ప్ ఏపీఎం లలిత దేవి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక అభివృద్ధి తో పాటు మహిళా హక్కుల సాధనకై సంఘాటీతం కావాలని, సర్వోదయ సంస్థ అందిస్తున్న ఉచిత న్యాయ సహాయం, కౌన్సిలింగ్, వృత్తి నైపుణ్యం శిక్షణాలు మరియు జీవోనోపాదుల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు వారి సమస్యల పరిష్కరించుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల సమాఖ్య అధ్యక్షురాలు రజిత మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న




హింసలకు మూలమైన లింగ వ్యత్యాసాలను కుటుంబ స్థాయి నుంచి మార్పు తేవాలి అనిన్నారు, స్త్రీ పురుషులు సమానం అనే భావన చిన్నతనం నుంచి పిల్లలకు నేర్పించాలి అని అన్నారు, సర్వోదయ సమన్వయము ద్వారా మహిళలల కోసం పని చేస్తున్న సఖీ, జిల్లా న్యాయ అధికార సంస్థ, స్వదర్ హోమ్స్ మహిళా సహాయక కేంద్రాలు సేవలను సద్వినియోగం చేసుకొని మహిళలపై జరుగుతున్న హింసలను నివారించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్, సమాఖ్య కార్యదర్శి అరుణ, సీసీ శాంసన్, రజిని సరవోదయ ఫీల్ ఆఫీసర్ రవీందర్ మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# చేనేత రంగాన్ని ఆదుకోవాలి

**దేశంలో వ్యవసాయం తర్వాత చేనేత రంగమే పెద్దది**

**చేనేత కార్మికులను ప్రభుత్వాలు చిన్నచూపు చూడొద్దు**

**చేనేత కార్మికులకు 23 లక్షల త్రిఫ్టు ఫండ్ చెక్కుల పంపిణీ**

**చేనేత సహకార సంఘం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్**

కమలాపూర్ అక్టోబర్ 3 మేజర్ న్యూస్ సూర్య : భారతదేశంలో వ్యవసాయ రంగం తర్వాత అతిపెద్ద రంగం చేనేత రంగమే అని, ప్రభుత్వాలు చేనేత రంగాన్ని చిన్నచూపు చూడకుండా అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని






మర్రిపల్లిగూడెం చేనేత సహకార సంఘం అధ్యక్షులు, కేడీసీసీబీ డైరెక్టర్ పోరండ్ల కృష్ణ ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ వద్ద చేనేత కార్మికులకు త్రిఫ్ట్ పండు చెక్కులను గురువారం పంపిణీ చేశారు. 47 మంది కార్మికులకు 23 లక్షల 76 వేల డబ్బులను పంపిణీ చేయగా, చిందం అశోక్ అనే కార్మికుడు చనిపోగా కుటుంబానికి 5 లక్షల చేనేత భీమా డబ్బులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత రంగాన్ని ఆదుకోవాలని, వారి సంక్షేమానికి పెద్దపీట వేయాలన్నారు. కార్మికుల కోసం త్రిఫ్ట్ ఫండ్ విడుదల చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కమిషనర్ శైలజ కు కార్మికులు రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శ్యామ్, జీయం రియాజ్,ప్రశాంత్, కార్మికులు పాల్గొన్నారు.

## పోస్ట్ మెన్ సేవలు అభినందనీయం

**జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత**

**విద్యాసాగర్ కు ఘన సత్కారం**

**ఆర్టిఐ ఉమ్మడిజిల్లా ఉపాధ్యక్షులు దూడం భాస్కర్**



ఆత్మకూరు అక్టోబర్ 03, (సూర్య న్యూస్): ఆత్మకూర్ మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న వీర్లవిద్యా సాగర్ సేవలు అభినందనీయమని ఆర్టిఐ వరంగల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు దూడం భాస్కర్ అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద పోస్ట్ మాన్ విద్యాసాగర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ గుర్తించి ఇటీవల ఎన్ జి ఓ ఎస్ సేవ సర్వీస్ వారు జాతీయ సేవరత్న అవార్డు అందచేశారని, చాలా అభినందనీయమన్నారు, డిజిటల్ ఆన్ లైన్ మెయిల్ ఇంటర్ నెట్ లాంటి సేవలు అందుబాటులు ఉన్నప్పటికీ పోస్ట్ మెన్ సేవలు మరువలేనివి సమయం పాలన అంకితభావం తో పని చేస్తున్న వీర్ల విద్యాసాగర్ ఇలాగే సేవలు కొనసాగించాలని కోరారు. భాస్కర్ వెంట బయ్య పైడి,తిరుమలగిరి గ్రామానికి చెందిన దూడం రమేష్ , బూర పెద్ద రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక పై అత్యాచారం చేసిన వ్యక్తి పై కేసు నమోదు

**చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి**

చెన్నారావుపేట అక్టోబర్ 3 (సూర్య మేజర్ న్యూస్): మైనర్ బాలిక పై అత్యాచారం చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి గురువారం తెలిపారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికను అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మాయమాటలు చెప్పి అత్యాచారానికి పాల్పడ్డాడని తెలిపారు. అంతేకాక ప్రేమ పేరుతో మోసం చేశాడని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వైభవంగా సాయిబాబా శరన్నవరాత్రి ఉత్సవాలు



ఆత్మకూర్ అక్టోబర్ 03, సూర్య న్యూస్:ఆత్మకూరు మండల కేంద్రంలోని షిరిడి సాయి బాబా ఆలయం గురువారం శరన్న వరాత్రి ఉత్సవాలు ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి రాంపల్లి పవన్ కుమార్ ఆచార్య ప్రత్యేక పూజలు నిర్వహించి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు గురువారం నుండి తొమ్మిది రోజులపాటు ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు భజన సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆలయ ట్రస్ట్ చైర్మన్ కోమాండ్ల చంద్రారెడ్డి తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో మహాన్నదాన కార్యక్రమం విజయదశమి రోజున సాయిబాబాసమాధి ఉత్సవం పల్లకి సేవ నిర్వహించబడతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు బూర ర సతీష్, జున్నుతు ల ఆది రెడ్డి దంపతులు రేవూరి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఏవిఆర్ వర్ధంతి వేడుకలు

**నివాళులర్పించిన చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ 'ముద్దసాని'**

చెన్నారావుపేట అక్టోబర్ 3 (సూర్య మేజర్ న్యూస్): నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ న్యాయవాది, చెన్నారావుపేట సొసైటీ వ్యవస్థాపకులు దివంగత అర్షనపెల్లి వెంకటేశ్వరరావు (ఏవిఆర్) 15వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని పాత సొసైటీ భవనం వద్ద ఉన్న దివంగత అర్శనపెల్లి వెంకటేశ్వరరావు విగ్రహానికి చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. వెంకటేశ్వరరావు పొదుపు చట్టాన్ని తీసుకొని వచ్చి భవిష్యత్ తరాల వారికి పొదుపు వారధిగా నిలిచారన్నారు. అంతేకాక చెన్నారావుపేట సొసైటీతో పాటు పురుష, మహిళా పొదుపు సంఘాల ఏర్పాటుకు సంఘాల బలోపేతానికి ఆయన తీవ్రంగా కృషి చేశారన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తూ ఆయన అడుగుజాడల్లో పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు జంగిలి రాజు, మజ్జిగ రాంబాబు, మహమ్మద్ బషీర్, బానోతు పూల్ శంకర్, ఇస్లావత్ గోపి, ఎడ్ల నారాయణరెడ్డి, జున్ను తుల మహేందర్ రెడ్డి, నాయకులు గుజ్జుల బాబురావు, పున్నం నరసయ్య, చిట్టె రవి, కేతిడి జైపాల్ రెడ్డి, బాణాపురం రవీందర్, కూతురు దామోదర్ రెడ్డి, సొసైటీ సీఈఓ చిట్టె రవి, సిబ్బంది సాదు కట్టారెడ్డి, మహమ్మద్ సలీం, కొలగాని రాఘవులు, మంచాల శ్రీనివాస్, గొట్టె ప్రవీణ్ కుమార్, మాసాడి రమేష్, జాటోత్ రాజ్ కుమార్, జంగిలి ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఆపద వేళ.... ఆమెకు భరోసా...?

**సత్వర సమాచారానికి మొబైల్ యాప్...**

**112 ఇండియా యాప్ మహిళలకు ఉపయుక్తం....!**




మొగుళ్ల పల్లి అక్టోబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య): మానవ సమాజంలో మహిళలపై అఘాయిత్యాలు దినదినం పెరిగిపోతున్నాయి. ఒంటరి మహిళలు, యువతులపై సమాజంలో దాడులు ఆగడం లేదు. మహిళల మెడలో నుంచి బంగారు గొలుసులు ఎత్తుకెళ్లిన ఘటనలు నిత్యం ఎక్కడో చోట చూస్తూనే ఉంటున్నాం. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మహిళల కోసం ఓ మొబైల్ యాప్ ను అందుబాటులోకి తెచ్చింది. మహిళలు,యువతులు అనుకొని ఆపదలో అత్యవసర సమయంలో దీనిని వినియోగించుకోవచ్చు. డయల్ 100 తరహాలోనే పనిచేసే ఈ నెంబరు వినియోగంపై చాలామందికి అవగాహన లేకపోవడంతో, 112 ఇండియా యాప్ ను రూపొందించింది. ఈ యాప్ ను ఉపయోగించుకోవడం ద్వారా ప్రాణాపాయ సమయంలో తక్షణమే సమాచారం వస్తుందని అందువల్ల నేరం జరగకుండా ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని పోలీసులు పేర్కొన్నారు.

**ఈ యాప్ పనిచేయాలంటే ఎలా...?**

మొబైల్ ప్లే స్టోర్ ద్వారా 112 ఇండియా యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలి, తర్వాత పేరు మొబైల్ నెంబర్ నమోదు చేసుకొని కనెక్ట్ అనే ఆప్షన్ క్లిక్ చేయాలి. అనంతరం రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు ఓటిపి వస్తుంది. ఆ ఓటిపి నంబర్ను వెరిఫై చేసిన తర్వాత క్లిక్ చేసే ఆ లొకేషన్ గుర్తించాల్సి ఉంటుంది. పేజీ తెరుచుకున్న తర్వాత అందులో పోలీస్, ఫైర్,మెడికల్, వరద, రైల్వే, ఇలా పలు ఆప్షన్స్ కనిపిస్తాయి. అవసరమైన ఆప్షన్ ను ఓపెన్ చేసి అత్యవసర సమయంలో వివరాలను నమోదు చేస్తే ఆ లొకేషన్ ఆధారంగా సమీపంలోని పోలీస్ స్టేషన్ను అనుసంధానం జరుగుతుంది. దాని ఆధారంగా సత్వరమే పోలీసులు అక్కడికి చేరుకొని ఆపదలో ఉన్న వారిని రక్షించే అవకాశం ఎంతగానో ఉన్నది. ఈ యాప్ ను మహిళలు, యువతులు ఆపద సమయంలో 112 కి డయల్ చేసి తద్వారా తక్షణమే సహాయం పొందే అవకాశాన్ని సద్వినియోగం చేయాలని పలువురు విశ్లేషకులు పేర్కొన్నారు.

# మత్స్యకారుల కుటుంబాల్లో సిరులు కురవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వరంగల్ ప్రతినిధి అక్టోబర్ 3 సూర్య: వరంగల్ జిల్లా ఉర్సు రంగసముద్రం వద్ద జరిగిన ఉచిత చేపల పంపిణి కార్యక్రమ ప్రారంభోత్సవం లో మత్స్య కార కుటుంబాలలో సిరులు కురవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అటవీ,పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన 100% పై రాయితీతో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తో కలసి మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. వరంగల్ పట్టణంలోని ఉర్సు రంగ సముద్రంలో మంత్రి సురేఖ కలేక్టర్ తో కలిసి చెరువులో చేపలను వదిలారు.ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ మత్స్యకారులకు ఉచిత చేపల పంపిణీ ఒక వరమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యవసాయ అనుబంధ రంగాల్లో వెలుగు నింపేందుకు ప్రణాళికల రూపొందిస్తున్నామన్నారు. అందు





జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

లో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా చెరువుల్లో చేప పిల్లల పంపిణీ చేపడుతు న్నట్లు తెలిపారు.చేప పిల్లల పంపిణీ గ్రామాల్లో పండగ వాతావరణం లో జరగాలని సూచించారు.ఈ ఏడాది భారీ వర్షాలకు చెరువులు నీటి వనరులన్నీ జలకల సంతరించుకున్నందున మత్స్యకారుల కుటుంబాలు సిరులు కురవాలని ఆకాంక్షించారు.చేపలను పంపిణీ చేయడమే కాకుండా ఆ చేపలను పట్టుకునేందుకు మత్స్యకారులకు వలలు తెప్పలు, ఇవ్వడంతోపాటు చేపలను నిల్వ చేసుకునేందుకు ఐస్ బాక్సులు వాటిని విక్రయించేందుకు ద్విచక్ర,ఫోర్ వీలర్ వాహనాలు సైతం రాయితీపై మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అండగా నిలుస్తుందని తెలిపారు.రాష్ట్రం ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహించడంలో భాగంగా మత్స్య సంపదపై దృష్టి సారించగా, కేంద్ర ప్రభుత్వం కూడా మత్స్య సంపద పెంపొందించేందుకు పలు ప్రోత్సాహకాలు అందజేస్తుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద పలు రకాలుగా మత్స్య సంపద పెంపొందించేందుకు ఎస్సీ ఎస్టీ, జనరల్, సామాజిక వర్గాలకు రాయితీపై ప్రోత్సాహకాలను అందజేస్తుందని, ఆయా పథకాలను సద్వినియోగం చేసుకొని మత్స్యకారులు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలన్నారు.

2024- 25 సంవత్సరానికి జిల్లాలోని 707 చెరువులు,ఒక రిజర్వాయర్లలో 194.127 లక్షల చేప పిల్లలు 100% సబ్సిడీపై పంపిణీ చేయుటకు ప్రణాళిక సిద్ధం చేసి నెల రోజుల్లోగా 100% పంపిణీ చేయుటకు అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.వరంగల్ పట్టణంలోని రంగసముద్రం చెరువులో 50 హెక్టార్ల నీటి విస్తీర్ణం కలిగి ఉన్న చెరువులో ఉచితంగా సరఫరా చేయడంలో భాగంగా నిబంధనల మేరకు 50 శాతం చేప పిల్లలను పంపిణీ చేశామని, అందులో 10 వేలు బొచ్చె రకం ,12500 రోహురకం, 2500 మెరిగే రకం మొత్తం 25 వేల చేప పిల్లలను చెరువులో వదలడం జరిగిందన్నారు.ఉర్సు మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో 79 మంది సభ్యులు ఉన్నారని గత సంవత్సరం 40 టన్నుల చేపల దిగుబడి రాగా సంఘానికి 20 లక్షల ఆదాయం సమకూరిందన్నారు. అదేవిధంగా 100% సబ్సిడీపై నాలుగు చెరువులలో 12.14 లక్షల రొయ్య పిల్లలను పంపిణీ చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, చింతాకుల అనిల్, జిల్లా మత్స్య శాఖ అధికారి నాగమణి, సంబంధిత అధికారులు మత్స్య సంఘాల సభ్యులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# పక్కా కార్యాచరణతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు

### సీఎం రేవంత్ రెడ్డి

### ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సీరియల్ నెంబర్ కేటాయించాలి

### సన్న రకం, దొడ్డు రకం ధాన్యానికి వేరువేరు కౌంటర్ ,

### కాంటాలు ఏర్పాటు

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్‌లు

### ప్రతి రోజు తనిఖీ చేయాలి

### -దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి చేయాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3,మేజర్ న్యూస్(సూర్య): పక్కా కార్యాచరణతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024 సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు , డీఎస్సి సర్టిఫికెట్ వెరిఫికేషన్, అపాయిం ట్మెంట్ ఆర్డర్ల ప్రక్రియ పై సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాల యం నుంచి రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, డిజిపి , ఇతర ఉన్నతాధికా రులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ లతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,ధాన్యం కొనుగోలు సంబంధించి జిల్లాలో పటిష్ట కార్యాచరణ తీసుకోవాలని అన్నారు. 7 వేల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. గతానికి భిన్నంగా ఈ సీజన్ నుంచి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కౌంటర్లు , కాంటాలు ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సిరియల్ నెంబర్ ఏర్పాటు చేయాలని, రైస్ మిల్లులకు తరలించే ధాన్యం బస్తాల పై ఆ సిరియల్ నెంబర్ వేయాలని అన్నారు. సన్న రకం ధాన్యం బస్తాల పై తప్పనిసరిగా సీరియల్ నెంబర్ ఉండాలని, దీనికి రెవెన్యూ కార్యదర్శులను వినియోగించుకోవాలని సీఎం తెలిపారు.ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా కమిషనర్ చర్యలు తీసుకోవాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడిచి పోకుండా టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులలో ప్రచారం కల్పించాలని, అదే విధంగా సన్న రకం దాన్యం గుర్తింపు పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. బస్తాలలో నింపిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించే లా రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలని, ప్రతి రోజు పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు లో వచ్చే ఇబ్బందుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. రాష్ట్ర బార్డర్ల వద్ద పోలీసులు అప్రమత్తం కావాలని, ఇతర జిల్లాల నుంచి మన వద్దకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. తాళ్ళు,తరుగు ఆంశం లో అవకతవకలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారులు ప్రతి రోజు కలెక్టర్ లతో కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షించాలని అన్నారు. సీఎంఓ అధికారుల సైతం నిరంతరం ధాన్యం కొనుగోలును పరిశీలించాలని, రెగ్యులర్ గా నివేదికలు అందించాలని అన్నారు.

### దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి చేయాలి

11,062 టీచర్ల భర్త కోసం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి విజయవంతంగా పరీక్షలు నిర్వహించి 1:3 క్రింద 25,239 మందిని ఎంపిక చేసి ఫలితాలు ప్రకటించామని, ఇప్పటి వరకు 9090 మాది అభ్యర్థులు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ జరిగిందని అన్నారు. 2 రోజుల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, అక్టోబర్ 9 సాయంత్రం 4 గంటలకు ఎంపికైన అభ్యర్థులకు





అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేయాలని అన్నారు. దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి కావాలని, జిల్లా కలెక్టర్లు దినిని ప్రాధాన్యత అంశంగా పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. దొడ్డు రకం ధాన్యానికి ప్రపంచంలో డిమాండ్ తగ్గిపోతుందని, కేంద్ర ప్రభుత్వం కూడా కొనుగోలు తగ్గించిందని అన్నారు.జిల్లా స్థాయిలో అవసరాల మేరకు నూతన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, తేమ యంత్రాలు వంటి సామాగ్రి సిద్ధం చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో దొడ్డు బియ్యం సన్న బియ్యం కొనుగోలుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని, ఒక్క నిమిషం రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. సన్న రకం ధాన్యం వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారి క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతు, విస్తీర్ణంలో సాగుచేసిన సన్న రకం, వచ్చిన దిగుబడి మొదలగు వివరాలను ధృవీకరించాలని అన్నారు.రవాణా కాంట్రాక్ట్ ప్రకారం వాహనాలు కొనుగోలు కేంద్రాల వద్ద షెడ్యూల్ కావాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిసిఓ వెంకటేశ్వర్లు, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిఈఓ వి.రాజేశ్వర్, డిఎంఓ వెంకటేశ్వర్లు, డీఆర్డిఓ మదన్మోహన్ రాజు, లీగల్ మెట్రాలాజీ విజయ్ కుమార్, డిహెచ్ఓ జి.మరియన్న, లతో కలిసి పాల్గొన్నారు.

# ఈనెల ఐదు లోపు ధృవీకరణ పత్రాలు సమర్పించాలి

**డీఎస్సీ 2023 కి ఎంపిక కాబడిన అభ్యర్థులకు శుభాకాంక్షలు**

**జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్**



ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 3 (మేజర్ న్యూస్): ఉపాధ్యాయ పోస్టులకు అర్హత పొందిన అభ్యర్థులు ఈనెల 5వ తేదీ లోగా వారి ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లాలో 192 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి డీఎస్సీ పరీక్షల ద్వారా 576 మంది అర్హత పొందారని వీరిలో 1:3 ప్రకారం పోస్టులను భర్తీ చేయడం జరుగుతుంది,1:3 నిష్పత్తిలో ఎంపిక కాబడినటువంటి అభ్యర్థులకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మరియు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు ఐదవ తేదీ వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించబడుతుందను, అర్హత పొందిన వారికి త్వరలోనే అపార్మెంట్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పూర్తి వివరాల కోసం జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని సంప్రదించాలని ఆ ప్రకటనలో కలెక్టర్ కోరారు.

# అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తాం

**సంబంధిత అధికారులు రోడ్ల పనులను త్వరితగతిగా పూర్తి చేయాలి**

**సొంత ఇంటి కలను నెరవేరుస్తాం: మంత్రి దనసరి సీతక్క**

ములుగు, సూర్యప్రతిని అక్టోబర్ 3 (మేజర్ న్యూస్): రానున్న కొద్ది కాలంలోనే జిల్లాలోని అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని, ఆయా శాఖల అధికారులు మంజూరైన రోడ్ల పనులను త్వరత గతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు మండలంలోని జంగాలపల్లి క్రాస్ నుండి ఎరుకల వాడ వరకు 80 లక్షల రూపాయలతో నిర్మించిన రోడ్డు పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పంచాయతీరాజ్, ఐటీడీఏ, ఆర్ అండ్ బి శాఖల ద్వారా దాదాపు 140 కోట్ల రూపాయలతో రోడ్డు పనులను చేపట్టడం జరుగుతుందని, 30 సంవత్సరాల గ్రామీణ ప్రాంతాల ప్రజల కల నెరవేరబోతున్నదని అన్నారు. ఆయా శాఖల అధికారులు చేపట్టిన రోడ్డు పనులను రెండు మూడు నెలల్లో పూర్తి చేసే విధంగా చొరవ చూపాలని, ఇటీవలనే 33 కోట్ల రూపాయలతో జంగాలపల్లి నుండి అంకన్నగూడెం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధికి ఎక్కడంతో పాటు యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ, లక్నవరం సరస్సు





లాంటి ప్రాంతాలకు జాతీయ రహదారితో అనుసంధానం చేస్తూ రోడ్డు వెడల్పు కార్యక్రమాలను చేపట్టబోతున్నామని స్పష్టం చేశారు. అత్యవసర సమయంలో ప్రతి ఒక్కరికి రోడ్డుతో అవసరం ఉంటుందని దీనిని దృష్టిలో ఉంచుకొని రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ములుగు నియోజకవర్గానికి గతంలో 3వేల 500 వందల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా నిరుపేదలకు అధిక మొత్తంలో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఉద్దేశంతో 5000 ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, రానున్న రోజులలో ములుగు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. త్వరలో నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ పేరుతో నిర్మించే ఇంట్లో నిర్మాణ పనులను పూర్తిచేసి సొంత ఇంటి కలలు నెరవేరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పక్కా కార్యాచరణతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు

**ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సీరియల్ నెంబర్ కేటాయించాలి**

**సన్న రకం, దొడ్డు రకం ధాన్యానికి వేరువేరు కౌంటర్ , కాంటాలు ఏర్పాటు**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలి**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్‌లు ప్రతి రోజు తనిఖీ చేయాలి**

**దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి చేయాలి: సీఎం రేవంత్ రెడ్డి**

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 03, మేజర్ న్యూస్: పక్కా కార్యాచరణతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024 సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు , డీఎస్సి సర్టిఫికెట్ వెరిఫికేషన్, అపాయింట్మెంట్ ఆర్డర్ల ప్రక్రియ పై సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, డిజిపి , ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, కమీషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా , అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి లు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సంబంధించి జిల్లాలో పటిష్ట కార్యాచరణ తీసుకోవాలని తెలిపారు. 7 వేల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసుకుంటున్నామని పేర్కొన్నారు. గతానికి భిన్నంగా ఈ సీజన్ నుంచి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కౌంటర్లు , కాంటాలు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సిరియల్ నెంబర్ ఏర్పాటు చేయాలని, రైస్ మిల్లులకు తరలించే ధాన్యం బస్తాల పై ఆ సిరియల్ నెంబర్ వేయాలని అన్నారు. సన్న రకం ధాన్యం బస్తాల పై తప్పని సరిగా సీరియల్ నెంబర్ ఉండాలని, దీనికి రెవెన్యూ కార్యదర్శులను వినియోగించుకోవాలని సీఎం తెలిపారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా కమిషనర్ చర్యలు తీసుకోవాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడిచి పోకుండా టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం నాణ్యత ప్రమాణాలపై



రైతులలో ప్రచారం కల్పించాలని, అదే విధంగా సన్న రకం దాన్యం గుర్తింపు పక్కాగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు. బస్తాలలో నింపిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించే లా రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలని, ప్రతి రోజు పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు లో వచ్చే ఇబ్బందుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. రాష్ట్ర బార్డర్ల వద్ద పోలీసులు అప్రమత్తం కావాలని, ఇతర రాష్ట్రాల నుంచి మన వద్దకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. తాళ్లు, తరుగు అంశం లో అవకతవకలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని , అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారులు ప్రతి రోజు కలెక్టర్ లతో కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షించాలని అన్నారు. సీఎంఓ అధికారుల సైతం నిరంతరం ధాన్యం కొనుగోలును పరిశీలించాలని, రెగ్యులర్ గా నివేదికలు అందించాలని అన్నారు. 11,062 టీచర్ల భర్త కోసం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి విజయవంతంగా పరీక్షలు నిర్వహించి 1:3 క్రింద 25,239 మందిని ఎంపిక చేసి ఫలితాలు ప్రకటించామని, ఇప్పటి వరకు 9090 మాది అభ్యర్థులు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ జరిగిందని అన్నారు. 2 రోజుల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, అక్టోబర్ 9 సాయంత్రం 4



గంటలకు ఎంపికైన అభ్యర్థులకు అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేయాలని అన్నారు. దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి కావాలని, జిల్లా కలెక్టర్లు దినిని ప్రాధాన్యత అంశంగా పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. దొడ్డు రకం ధాన్యానికి ప్రపంచంలో డిమాండ్ తగ్గిపోతుందని, కేంద్ర ప్రభుత్వం కూడా కొనుగోలు తగ్గించిందని అన్నారు. ప్రజలకు అందించే రేషన్ బియ్యం అక్రమ రవాణా, దుర్వినియోగాలను అరికట్టేందుకు జనవరి నుంచి సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో తెలంగాణ వ్యాప్తంగా 60 శాతం మేర సన్న రకం ధాన్యం సాగు చేశారని, ప్రభుత్వం 91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా తో చర్యలు తీసుకుంటుందని, దాదాపు 47 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వడ్ల కొనుగోలు చేయబోతున్నామని అన్నారు. జిల్లా స్థాయిలో అవసరాల మేరకు నూతన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఉన్నదా అధికారులు పాల్గొన్నారు.

## కుక్కల వృద్ధి నియంత్రణ

# శస్త్ర కేంద్రాన్ని సిద్ధం చేయండి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 03 మేజర్ న్యూస్ సూర్య:ససోమవారం వరకు కుక్కల వృద్ధి నియంత్రణ శస్త్ర చికిత్సా కేంద్రాన్ని సిద్ధం చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి భూపాలపల్లి జిల్లా కేంద్రం హనుమాన్ నగర్ ఏర్పాటు చేయనున్న యానిమల్ బర్త్ కంట్రోల్ యూనిట్ ను పరిశీలించారు. ఈ





సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ శస్త్ర చికిత్సలు అనంతరం కుక్కలు ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆపరేషన్ తదుపరి కుక్కలను విడిగా ఉంచాల్సిన అవసరం ఉన్నందున ఐరన్ కేజ్ సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. కేంద్రం పరిసరాలు. పరిశుభ్రంగా తయారు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సెగ్గం వెంకటరాణి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో కొలువు దీరిన దుర్గామాతలు

### బాలా త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు



చెన్నారావుపేట అక్టోబర్ 3 (సూర్య మేజర్ న్యూస్): శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చెన్నారావుపేట, అక్కల్ చెడ, లింగాపురం, తదితర గ్రామాలలో దుర్గామాత అమ్మవారు కొలువు దీరారు. గురువారం నిర్వాహకులు ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాలలో దుర్గామాత అమ్మవార్లను ప్రతిష్టించారు. మొదటిరోజు బాల త్రిపుర సుందరి అవతారంలో దుర్గామాత అమ్మవారు దర్శనమిచ్చారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిద్దేశ్వర ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, గణేష్ శాస్త్రి, సాయి శాస్త్రి, నరేష్ శాస్త్రి, అక్కల్ చెడ విగ్రహ దాత పెద్దమల సతీష్- సరిత, మల్లికాంబ, శ్రీలత, చీరల దాత సంకెళ్ల సదానందం- చిట్టి, సంకెళ్ల శ్రీకాంత్, యాకమ్మ, ఓదమ్మ, బోనగిరి ప్రశాంత్, కొత్త శ్రీకాంత్, ఈర్ల ప్రశాంత్, ముత్యం శేషమ్మ, గుంటి వెంకటమ్మ, అరుణ, ఈశ్వరమ్మ, సన్ని, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం

### దాతల సహాయం మరువలేనిది: అబ్బు సతీష్

కన్నాయిగూడెం, అక్టోబర్ 03(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం శంకరాజుపల్లి గ్రామానికి చెందిన మంతెన మానస, సుమన్ దంపతుల చిన్న కుమారుడు గగన్ 3సంవత్సరాల వయస్సు ఉంటుంది. గగన్ అనుకోకుండా పాము కాటుకు గురైనాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు తీసుకువెళ్లడం జరిగింది.నిరుపేద కుటుంబం కావడంతో తన కుమారుడిని బ్రతికించాలని సోషల్ మీడి యా ద్వారా వేడుకోవడం జరిగింది. చివరకి బాబు పరిస్థితి విష మించి గురువారం ఉదయం మృతి చెందటం జరిగింది. బాబు దహన సంస్కారాలకు ముప్పనపల్లి సహాయనిధి అధ్యక్షులు అబ్బు సతీష్ దాతల సహాయంతో 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సహాయనిధి సభ్యులు యం. డి. ఫైజోద్దీన్ పాల్గొన్నారు.



# పాముసూరు గ్రామంలో కరెంటు కష్టాలు

### శివునిపల్లి సబ్ స్టేషన్ నుంచి సరఫరా ఇవ్వాలి

### సమస్యను తీర్చాలంటూ గ్రామస్తుల రాస్తారోకో

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 3,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం పాముసూరు గ్రామంలో కరెంటు కష్టాలు తీర్చాలంటూ గ్రా మస్తులు గురువారం రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గతంలో నమిలిగొండ, శివునిపల్లి సబ్ స్టేషన్ నుంచి తమ గ్రామానికి కరెంటు సరఫరా ఉన్నప్పుడు ఎటువంటి సమస్యలు తలెత్తలేదని తెలిపారు. ఎప్పుడైతే శివునిపల్లి,నమిలిగొండ గ్రామాల సబ్ స్టేషన్ల నుంచి సరఫరాను తీసివేసిఉప్పుగల్లు సబ్ స్టేషన్ నుంచి తమ గ్రామానికి సరఫరా రావడంతో గత ఆరు నెలలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్య గురుంచి గతంలో డిఈఈ,ఏడిఈఈ,ఏఈఈ లకు విన్నవించిన ఏమాత్రం పట్టించుకోవడం లేదని వాపోయారు.ప్రతి రోజు గంటల కొద్ది కరెంటు పోతుందని ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా రాత్రి పూట కరెంటు లేక బతుకమ్మ ఆడే మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారు తెలిపారు. గ్రామంలో లైన్ మెన్, జూనియర్ లైన్ మెన్ లేరని చిన్న చినుకు పడితే వెంటనే కరెంటు సరఫరాను నిలిపివే స్తున్నారని తమగ్రామంలో ఎల్ఎంను,ఏఎల్ఎం ను అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు.శివునిపల్లి సబ్ స్టేషన్ నుంచి తమ గ్రామానికి సింగిల్ ఫేజ్ కరెంటు వ్యవసాయ బావులకు త్రిఫేజ్ కరెంటు సఫరెటుగా ఇవ్వాలన్నారు. అధికారులు వెంటనే స్పందించి తమ సమస్యను పరిష్కారం చేయాలనిలేని పక్షంలో స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఒగ్గు రాజు,పొన్న బీరయ్య,తాళ్లపల్లి రాజు,పొగాకు కుమారస్వామి, కొడారి రమేష్,ఎండి అన్వర్,బత్తుని యశోదమ్మ,లక్ష్మి,తాళ్ళపల్లి స్వరూప,అరుణ, విజయమ్మ, రమ,కేశోజు యాకాంబ్ర చారి,కోట నాదాం, శివారెడ్డి, కట్ట చంద్రయ్య, గుంటి కుమార్ తదితరులు పాల్గోన్నారు.



## మహిళలను అవమానిస్తున్న కేటీఆర్

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 3,మేజర్ న్యూస్ (సూర్య): మంత్రి కొండా సురేఖపై మాజీ మంత్రి కేటీఆర్ డబ్బులిచ్చి సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేయిస్తున్నారని మండలంలోని మీది కొండ గ్రామానికి చెందినకడియం యువసేన స్టేషన్ ఘనపూర్ సోషల్ మీడియా ఇంచార్జి కాసాని శ్రీకాంత్ యాదవ్ అన్నారు.




గురువారం శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ కేటీఆర్ కు మొదటి నుంచి మహిళలంటే చులకన భావం ఉందని అన్నారు.కేటీఆర్ సోదరి కవిత పట్ల ఎవరైనా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే కేటీఆర్ సమర్థిస్తారా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా మంత్రిపై అసత్యపు ప్రచారాలు మానుకోవాలని లేదంటే తెలంగాణ మహిళలు తిరగబడి కేటీఆర్ కు తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు.

# శ్వేతార్కలో ఆరంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

## ఘనంగా జరిగిన మొదటి రోజు కలశ స్థాపనతో బాలా త్రిపుర సుందరి అలంకరణలో దేవి చతుశష్టి ఉపచారాలు





కాజీపేట అక్టోబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్కమూలగణపతి దివ్య క్షేత్రంలో శారదీయ శరన్నవరాత్రి ఉత్సవ లో భాగంగా గురువారం మొదటి రోజు శైలపుత్రి (బాలాత్రిపురసుందరి) అమ్మవారిగా అలంకరణ చేసుకొని దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ గాయత్రి మాత అమ్మవారికి బాలా త్రిపుర సుందరి రూపముగా పూజలు నిర్వహించుకోవడం జరిగింది. దేవాలయానికి రంగంపేట ఆశ్రమ వాసి గురు మదనానంద పీఠాదీశ్వరులు పరమహంస పరివ్రాజకచార్య శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతిస్వామి దేవి నవరాత్రుల సందర్భంగా శ్వేతార్క మూల గణపతి దేవాలయానికి విచ్చేయనున్నారు. ముందుగా గణపతి పూజ, పుణ్యాహవాచనం నవగ్రహ ఆవాహిత దేవత పూజలు నిర్వహించుకొని అనంతరం అఖండ దీపారాధన నిర్వహించుకుని దేవాలయ చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర్లు శర్మ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. అనంతరం చండీ ఉపాసకులు బ్రహ్మశ్రీ అయినవోలు సాయికృష్ణశర్మ మంత్రోచ్చారణతో అమ్మవారికి చతుష్షష్టి ఉపచార, లలితా, నవదుర్గ అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు సీనమ్మ, ఉమారాణి, సునంద, కల్పన, ఊమాదేవి, జయమ్మ, అరుణ, సుధా, మంజుల, మహేష్, పవన్, తుమ్మ శ్రీనివాస్, తదితరులు పాల్గొని వీచేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాద, అన్న ప్రసాద వితరణను అన్నపూర్ణ భవన్లో నిర్వహించారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతాం: ఎమ్మెల్యే

దుగ్గొండి అక్టోబర్ 3 (మేజర్ న్యూస్ ): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా నెరవేరుస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మధిర గ్రామంలో తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పైలెట్ సర్వే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందజేయాలనే ఉద్దేశంతోనే ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా జాప్యం జరుగుతున్నప్పటికీ, ఐదేళ్లలో అన్ని పనులు పూర్తి చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టిస్తామన్నారు. ప్రతి ఒక్కరికి రుణమాఫీ అందేలా అమలు చేస్తామన్నారు. ఇందిరమ్మ పాలన కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. కొత్త డిజిటల్ కార్డులో కుటుంబ డేటా మొత్తం పొందుపరచబడునన్నారు. ఈ కార్డుద్వారా రేషన్ తో పాటు ఆరోగ్య, సంక్షేమ పథకాలు





లబ్ధి పొందవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, అధికారులకు సహకరించాలని కోరారు. నియోజకవర్గం లోని 179 గ్రామపంచాయతీలో మధిర గ్రామాన్ని పైలెట్ గా ఎంచుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. అనంతరం గ్రామంలోడిజిటల్ కా ర్డు సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే. కృష్ణవేణి, తహసిల్దార్ రవి చంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఎంపీడీవో డాక్టర్ అరుంధతి, ఎంపీ ఓ శ్రీధర్ గౌడ్, మార్కెట్ కమిటీ సభ్యులు ధంజానాయక్ రామారావు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రల బాబు, నాయకులు రాజేశ్వరరావు, శ్రీనివాస్, నర్సింగారావు, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, ఇంద్ర దేవ్, ప్రభుత్వ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బైక్ దొంగ అరెస్ట్





గీసుగొండ అక్టోబర్ 3 మెహర్ న్యూస్ (సూర్య) వరంగల్ పడమర కోటకు చెందిన మైదా మహేష్ అనే వ్యక్తి చింతపల్లి రైల్వే స్టేషన్ వద్ద ట్రాక్ మెన్ గా విధులు నిర్వహిస్తుంటారు. తన బైక్ (అ్క-20-అ్క-2364 ) ను స్టేషన్ చింతలపల్లి వద్ద టూల్ రూమ్ ముందు పార్కింగ్ చేశారు. విధులు ముగించుకొని తిరిగి తన బైక్ ను చూసేసరికి కనిపించలేదు. అట్టి టూ వీలర్ వాహనాన్ని తమిళనాడుకు చెందిన పేరుమల్ గోపీనాథ్ అనే వ్యక్తి దొంగలించి అనుమానాస్పదంగా ఊకల్ క్రాస్ రోడ్ వద్ద కనిపించడంతో గీసుగొండ ఏస్.ఐ కుమార్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమాన స్పందంగా పట్టుబడ్డాడు. అతని వద్ద ఉన్న వాహనాన్ని చూడగా అది మైదా మహేష్ యొక్క ద్విచక్ర వాహనంగా పోలీసులు గుర్తించారు.వెంటనే బైక్ దొంగను గీసుగొండ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు సీఐ బాబు లాల్ తెలిపారు.



# దుర్గమాత నవరాత్రి ఉత్సహాలు ప్రారంభం

ఖానాపురం అక్టోబర్ 03,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూరం మండలంలోని పలు గ్రామాలతో పాటు అశోక్ నగర్ పాత గ్రామపంచాయతీ ఆవరణలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ నిర్వహణలో గ్రామ ప్రజలు మరియు దాతల సహకారంతో 20 సంవత్సరాలు పూర్తి చేసుకుని 21 వ సంవత్సరం నవరాత్రులు నిర్విoచుస్తున్న దాతలు మరియు కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా శ్రీ దేవీ కమిటీ అధ్యక్షుడు లాలు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలు నిర్వహణకు సహకరించిన దాతలకు గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలపడం జరిగింది. అలాగే దుర్గ మాత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించడం జరిగింది. శ్రీ దుర్గా దేవి అనుగ్రహం ఎల్లవేళలా గ్రామ ప్రజలపై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. విగ్రహ దాత జాడి సుజాత ప్రభాకర్ దంపతులు పూజ కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండోజు లాలు, కమిటీ సభ్యులు నిమ్మల రమేష్ , నడిపెల్లి భారత్, కొల శ్రీకాంత్, మక్కా విజయ్, కొల నవీన్, తన్నీరు రాకేష్ మరియు అర్చకుడు గుగ్గిల అరవింద్ చారి పాల్గొనడం జరిగింది.

# ఆర్థిక సాయం అందించిన అత్తి రేవతి కుమార్



పర్వతగిరి (అక్టోబర్3 )సూర్య న్యూస్: వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన ఇల్లందుల అంకుష్, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యం అందించి అనంతరం ఇదే గ్రామానికి చెందిన అలుగునూరి సమ్మయ్య, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యం అందజేసిన వడ్లకొండ మాజీ ఎంపిటిసి అత్తి రేవతి కుమార్, ఈ కార్యక్రమంలో వడ్లకొండ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు, బలే రాజు గౌడ్, వల్లందాస్ రంగయ్య ఎక్స్ ఎంపీపీ, నరుకుడు, రవి పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్, వల్లందాస్, నరసయ్య వడ్లకొండ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్ ఉప్పలయ్య, మోడం రమేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కోదాటి కుమార్ రావు, వల్లందాస్ ఏలియా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జుట్టుకొండ రాజు మాజీ వార్డ్ మెంబర్, వెంకన్న, కట్ట శ్రీనివాస్, పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి, వల్లందాస్ (చిన్న) రంగయ్య, వడ్లకొండ కాంగ్రెస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి, అలుగునూరి రాజు, నరుకుడు రవి కాంగ్రెస్ నాయకులు వల్లందాస్ భాస్కర్ కాంగ్రెస్ నాయకులు, వల్లందాస్ రాజేంద్రప్రసాద్ యూత్ కాంగ్రెస్ నాయకులు, నరుకుడు, సందీప్ యూత్ కాంగ్రెస్ కోశాధికారి, వంగాల, చింటూ యూత్ కాంగ్రెస్ నాయకులు, వల్లందాస్, రవి యూత్ కాంగ్రెస్ నాయకులు, వల్లందాస్ చిన్న కొమురయ్య, వల్లందాస్ యాకయ్య, వల్లందాస్ యాకయ్య, వల్లందాస్ ఐలయ్య, మరియు కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే ప్రతిపక్షాలపై కేసులా



## చల్ల నారాయణరెడ్డి

కాటారం, అక్టోబర్ 03, మేజర్ సూర్య న్యూస్: ప్రశ్నిస్తే ప్రతిపక్షాలపై కేసులు పెడతారా అంటూ బిజెపి రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి అన్నారు. గురువారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి నేతలతో కలిసి నారాయణరెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ మంథని శాసనసభ్యులు తనమీద కుట్ర, కక్ష సాధింపుకు పాల్పడుతూ కేసులు నమోదు చేయిస్తున్నారని చల్ల ఆరోపించారు. బిజెపి పార్టీ పక్షాన ప్రశ్నిస్తే కేసులు పెడతారా అని అన్నారు. బిజెపి పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరాభిమానాలు సహించలేక పోలీసుల సహకారంతో తనమీద అక్రమంగా కేసులు పెడుతున్నారని చల్ల అన్నారు. ఆగస్టు 30వ తేదీన జరిగిన కాటారం మండల ఆటో యూనియన్ సభ్యులకు బిజెపి పార్టీ తరపున మద్దతుగా ధర్నా కార్యక్రమంలో పాల్గొంటే బిజెపి పార్టీకి ఎక్కడ ఆధర అభిమానం వస్తుందో అని ఓర్వలేక సిఐ చేత కేసు బుక్ చేయించారని అన్నారు. సొంత మండలం అయిన కాటారం మండల కేంద్రం తోపాటు మహాదేవపూర్ లో వంద పడకల ఆసుపత్రి , మార్చురి గది కట్టించమని అడిగితే పట్టించుకోవడంలేదని ఈ సందర్భంగా విమర్శించారు. కాటారంలో ప్రభుత్వ హాస్పిటల్ ఉన్న సరైన వైద్య సిబ్బంది లేక, మండలంలోని పల్లె దావకానాల్లో వైద్య సిబ్బంది లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టించే సంస్కృతి మానేసి, అభివృద్ధి చేయాలని చల్లా నారాయణరెడ్డి ఈ సందర్భంగా సూచించారు. కేసులకు భయపడేది లేదని, 100 కేసులు పెట్టిన వెనుతిరిగేది లేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల బిజెపి అధ్యక్షులు బండం మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, మండల ఇన్చార్జి పిల్లామారి సంపత్, డోలి అర్జయ్య, రాజు యాదవ్, కేతిరి రాజు, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఆరోగ్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి

### స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్,అక్టోబర్3,మేజర్ న్యూస్(సూర్య):నిరుపేద ప్రజల ఆరోగ్యానికి భరోసా సీఎం సహాయనిధిఅని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన సింగపురం కొమురయ్య అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తన దృష్టికి రావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా 2లక్షల 50వేల రూపాయల విలువ గల ఎల్ఓసిని గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం బాధితులకు అందిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. పేద ప్రజలకు సీఎం సహాయనిధి గొప్ప వరంలాంటిదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్ట్ నూతన మండల కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా కటుకూరి సాంబశివరావు



మంగపేట, అక్టోబర్ 3, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండల వర్కింగ్ జర్నలిస్ట్ ల కమిటీ బుధవారం గౌరవ అధ్యక్షులు జానపట్ల జయరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల నూతన వర్కింగ్ జర్నలిస్ట్ కమిటీ ఎన్నుకోగా అధ్యక్షులుగా కటుకూరి సాంబశివరావు, ప్రధాన కార్యదర్శిగా పొలసాని శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చెట్టుపల్లి స్నేహ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షులు సాంబశివరావు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్ట్ ల సమస్యల కై కృషి చేస్తానన్నారు. ఈ ఎన్నికలో ఉగ్గుమల్ల గణేష్, అజారుద్దీన్, ఈసంపల్లి సురేందర్, మైప శంకర్, బోడ ప్రవీణ్, గడ్డం ప్రశాంత్, పోలూరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి అక్టోబర్3(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కొండూరు గ్రామ మాజీ సర్పంచ్ సోమల నాయక్ కుమార్తె శివాని గురువారం అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కొండూరు గ్రామానికి వచ్చి శివాని మృతదేహా నికి పూలమాలవేసి నివాళులు అర్పించారు సోముల నాయక్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు ఆయన వెంట మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పూస మధు అషరఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్3,మేజర్ న్యూస్(సూర్య): అప్పుల బాధతో ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తానేదార్ పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. సీఐ వేణు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని ఆకుల శ్రీనివాస్ (55) అనే వ్యక్తి 8 లక్షల రూపాయలు అప్పులు చేశాడు.వాటిని తీర్చలేక మనస్తాపం చెందిన శ్రీనివాస్ గురువారం ఉదయం 8 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి పైకప్పు ఇనుపరాడ్డుకున్న ఫ్యానుకు వైరుతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి శవ పంచనామా జరిపి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎంజీఎంకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



## ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

శాయంపేట, అక్టోబర్ 03,( సూర్య న్యూస్ ) : మండల పరిధిలోని 24 గ్రామాలలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఉత్సవ నిర్వాహక సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి డప్పు చప్పుల్ల నడుమ అమ్మవారిని ప్రతిష్టించారు. మండల కేంద్రంలోని శ్రీ శివ మార్కండేయ, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయాలలో విగ్రహ దాత సీనియర్ న్యాయవాది లెక్కల జలంధర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. మొదటిరోజు అమ్మవారిని బాలా త్రిపుర సుందరిగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మార్త రాజకుమార్ దుర్గా హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్య ప్రకాష్, భక్తులు పాల్గొన్నారు.



## కొలువుదీరిన దుర్గామాత

### దేవి శరన్నవరాత్రులు ప్రారంభం

గణపురం అక్టోబర్ 03 మేజర్ న్యూస్ సూర్య: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం దుర్గామాత కొలువుదీరింది. అమ్మవారిని భారీ ఊరేగింపు మధ్య ఉత్సవ కమిటీ సభ్యులు మంటపాలకు తరలించారు మండల కేంద్రంలో రెండు చోట్ల అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించారు. మొదటి రోజు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని ఒక్కో రోజు ఒక్కో రూపంలో ప్రత్యేకంగా అలంకరిస్తారు.

## ఆత్మహత్యాయత్నం చేసుకున్న వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



చెన్నారావుపేట అక్టోబర్ 3 (సూర్య మేజర్ న్యూస్): పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చెన్నా రావు పేట గ్రామంలో గురువారం వెలుగు లోకి వచ్చిం ది. గ్రామస్తుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన చింతకాయల చంద్రమౌళి (55) గ్రామ శివారులోని తన వ్యవసాయ భూమి వద్ద ఆదివారం ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. వెంటనే చుట్టుపక్కల ఉన్న రైతులు గమనించి చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడినుండి ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుడికి భార్య వినోద, కుమారుడు దిలీప్, కూతురు శిరీషలు ఉన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య జిల్లా కమిటీ ఎన్నిక



భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 3 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య భూపాలపల్లి జిల్లా కమిటీ ఎన్నిక గురువారం రాష్ట్ర కమిటీ ఆదేశాలతో జరిగింది.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కళాకారుల కమిటీ ఏకాగ్రహంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఆకుల శ్రీనివాస్ గోవిందుల వెంకటరమణ పాతూరు రాజిరెడ్డి అధ్యక్షులుగా దొడ్ల మల్లికార్జున్ ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా. వావిళ్ళ రమేష్ కోశాధికారి. జంజర్ల రవీందర్ సహాయ కార్యదర్శులుగా. తాళ్ల పెల్లి శంకర్ .రంగు రవీందర్ గౌడ్. కన్వీనర్ మురారి మొగిలి మునుకుంట్ల సమ్మయ్య ముఖ్య సలహాదారులుగా పెద్దోజు కుమారస్వామి అట్కాపురం తిరుపతి దానవీని వెంకటస్వామి పినుమండ్ల సాంబయ్య బొల్లవేణి శ్రీనివాస్ యాదవ్ పెద్దోజు సుదర్శన్ మట్టెల జైపాల్. రమేష్ సుధాకర్ వీరన్న ఇండ్ల రాంబాబు తదితరులు ఎన్నికయ్యారు.

# భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో ఆహ్వాన పత్రిక పూజలు నిర్వహించిన ఆర్యవైశ్య మహాసభ సభ్యులు



పర్వతగిరి (అక్టోబర్ 3) సూర్య న్యూస్ : ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఈనెల 6 కార్యక్రమాన్ని పురస్కరించుకొని కీర్తి నగర్ కన్యకా పరమేశ్వరి వాసవి మాత టెంపుల్ లో మరియు భద్రకాళి అమ్మవారి టెంపుల్ లో ప్రథమ ఆహ్వాన పత్రిక పూజలను ఆర్యవైశ్య మహాసభ జిల్లా నూతన అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారి ఈ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఆర్యవైశ్య మహాసభ





వరంగల్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవ ఆహ్వాన పత్రికలను అమ్మవారి ఆశీస్సుల అనంతరం వితరణ చేశారు .ఈ కార్యక్రమాల్లో ఉమ్మడి జిల్లా కన్వీన వంగేటి అశోక్ కుమార్ కోశాధికారి గంద శ్రీనివాస్ గుప్తా గీసుకొండ మండల అధ్యక్షులు ఇమ్మడి శ్యాంబాబు కొడకండ్ల భద్రయ్య వేములపల్లి సోమేశ్వర్ పుల్లూరి రఘుబాబు అల్లాడి వీరభద్రయ్య శ్రీరాం శ్రీనివాస్ మిత్తింటి సురేందర్ యాద గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాకాలనీలో నవరాత్రి ఉత్సవాలు

ఖానాపురం అక్టోబర్ 03,సూర్య మేజర్ న్యూస్ : అశోక్ నగర్ ఇందిరా కాలనీ దబ్బీరిపేట రోడ్డు ఆవరణలో దుర్గమాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు గురువారం నుండి ప్రారంభం ఐనట్లు కమిటీ అధ్యక్షులు జక్కుల భానుకుమార్ తెలిపారు. అలాగే దాదాపు 10 సవత్సరాల నుండి అంగరంగ వైభవంంగా ఉత్సవాలు జరుపుతున్నాం భక్తులకు కోరిన కోరికలు తీర్చే మా తల్లి దుర్గ మాత, ఈ సంవత్సరంనికి గాను అలకుంట సాలమ్మా వెంకటయ్య విగ్రహ దాతలుగా ఉన్నారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామప్రజలు దాతల సహకారంతో మరియు కమిటీ సభ్యులు అందరం కలిసి ఘనంగా నిర్వహింస్తున్నము అని అన్నారు. అలాగే ఇన్ని సంవత్సరాలు నిర్వహణకు సహకరించిన విగ్రహ దాతలకు వివిధ రకాల దాతలకు గ్రామ ప్రజలకు పేరుపేరునా కమిటీ తరుపున ధన్యవాదాలు అన్నారు. శ్రీ దుర్గాదేవి అనుగ్రహం ఎల్లవేళలా గ్రామ ప్రజల పై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.కమిటి సభ్యులు మరియు భక్తులు ఈ పూజ కార్యక్రమంలో జక్కుల భాను కుమార్,ఇర్ప లక్ష్మణ్, ఈసం లక్ష్మి నారాయణ,వజ్జ శ్రావణ్, చేర్ప మునేందర్, వట్టం సతీష్,దుస్స కుమార్, దుర్గం సతీష్,చెన్నూరి సారంగపాణి,పోలు రమేష్, దుంపోజ్ హరీష్,మోకాళ్ళ సందీప్, వేంపెల్లి సాయి,ఈసం లింగమూర్తి,ధనుసరి సాయి, జోగా వెంకటేష్, గొలుసుల బన్నీ, ఇర్ప వీరభద్రం,పెనక నిరంజన్ అయ్యగారు అరవిందచారి తదితరులు



పాల్గొన్నారు.



## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

రాయపర్తి అక్టోబర్ 3 (మేజర్ న్యూస్ సూర్య): దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన కోసం ప్రత్యేకముగాఏర్పాటుచేసిన మండపాలలో దుర్గామాత విగ్రహాన్ని నిలబెట్టి భక్తులు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు గురువారం మొదటి రోజుఆదిలక్ష్మి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు

# బతుకమ్మ తల్లి విగ్రహం ఏర్పాటుకు మామిడి కుటుంబ సభ్యుల ముందడుగు



**ఇనుగుర్తి, అక్టోబర్ 03, మేజర్ న్యూస్(సూర్య):** ఇనుగుర్తి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో బతుకమ్మ తల్లి విగ్రహం లేకపోవడంతో గ్రామంలోని మహిళలు,ఆడపడుచులు సమీప చెరువు,కుంటల వద్ద బతుకమ్మ వేడుకలు జరుపుకునేవారు.ఈ విషయాన్ని గమనించిన మామిడి కుటుంబ సభ్యులు విగ్రహం ఏర్పాటుకు ముందడుగు వేశారు.ఈ సందర్భంగా అయ్యగారిపల్లి గ్రామంలోని చెరువు ప్రాంగణంలో మామిడి కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయ,సహకారలతో దాదాపు 1లక్ష రూపాయలతో గ్రామ ప్రజల సమక్షంలో విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మామిడి సోమయ్య,మాజీ సర్పంచ్ మామిడి శోభన్,మాజీ ఎంపీటీసీ మామిడి జనార్దన్,బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మామిడి వీరన్న,రైతు కోఆర్డినేటర్ మాలోత్ మంగ్య నాయక్,మాజీ ఎంపీటీసీ మంజుల మంగ్యా,బానోత్ సూర్య నాయక్,మలిశెట్టి శ్యామ్,మాజీ ఉప సర్పంచ్ మాదికుంట్ల వెంకన్న,బొల్లు కృష్ణ,మెట్టు రాజు,మామిడి కిరణ్,మార్క సారయ్య,బొల్లు సంపత్,గ్రామ ప్రజలు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్టీయు టీఎస్ జిల్లా అధ్యక్షునిగా సంకా బద్రినారాయణ..మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నిక...





మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 03, మేజర్ న్యూస్(సూర్య):పీఆర్టీయు టీఎస్ జిల్లా శాఖ అధ్యక్షునిగా సంకా బద్రి నారాయణ మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్లో జరిగిన జిల్లా శాఖ సర్వసభ్య సమావేశంలో ఆయనను జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకుంది.జిల్లా ప్రధాన కార్యదర్శిగా మిరియాల సతీష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వీరితో పాటు జిల్లాలోని18 మండలాలకు చెందిన 45 మంది ఉపాధ్యాయులు జిల్లా కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా శాఖ అధ్యక్షులు సంకా బద్రి నారాయణ మాట్లాడుతూ... జిల్లా శాఖ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు జిల్లా పీఆర్టీయూ టీఎస్ ప్రాథమిక సభ్యులకు, మండల,జిల్లా,రాష్ట్ర బాధ్యులకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికకు తోడ్పాటునందించిన రాష్ట్ర శాఖ అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్ ,ఎమ్మెల్సీలకు బద్రి నారాయణ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో సంఘ పటిష్టతకు కృషి చేస్తానని, ప్రతి ప్రాథమిక సభ్యుని కి అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎల్లవేళలా పరిష్కరిస్తానని ఆయన తెలియజేసారు. రాబోయే రోజుల్లో పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలు, మంచి ఫిట్మెంట్ తో కూడిన పీఆర్సీ రావడానికి, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ విధానాన్ని పునరుద్ధరించడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని సంకా బద్రి నారాయణ అన్నారు.రాబోయే రోజుల్లో బదిలీలకు ,ప్రమోషన్లకు ఒక క్యాలెండర్ విధానాన్ని రూపొందించడానికి రాష్ట్ర శాఖ ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో 18 మండలాల అధ్యక్ష కార్యదర్శులు, మహబూబాబాద్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి రాంజీ నాయక్, కాపరబోయిన సుజాత, పిఆర్టియు టిఎస్ రాష్ట్ర బాధ్యులు, టి .మురళీధర స్వామి, బి.గీత, కళ్లెం వెంకటరెడ్డి , గుగులోతు హాల్యా నాయక్, మహమూద్ అలీ, కోట కనకయ్య, దేశపోయిన వెంకన్న, కే. లక్ష్మారెడ్డి, పి.ప్రవీణ్ కుమార్, హెచ్.శంకర్ ,కే నాగరాజు, ఓ.సుశీల జి.భవాని,బి.కౌసల్య, డి .శేఖర్,వై.అశోక్ వీరన్న,భోజన్ పాల్గొన్నారు.

## గంగా కావేరి సీడ్స్ 3122 హైబ్రిడ్ మొక్కజొన్న అధిక దిగు బడులు సాధించవచ్చు. కంపెనీ ఏరియా మేనేజర్ మధుకృష్ణ.




కొత్తగూడ అక్టోబర్ 03 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండలంలోని వెలుబెల్లి గ్రామం లో మొక్కజొన్న పంట ప్రదర్శన క్షేత్రం గంగా కావేరి సీడ్స్ వారి ఆధ్వర్యంలో. జికె (3122) మొక్కజొన్న పంట పై గురువారం ఉదయం ప్రదర్శన క్షేత్ర నిర్వహించారు ఈ సందర్భంగా కంపెనీ ఏరియా మేనేజర్ మధుకృష్ణ మాట్లాడుతూ జికె. 3122 మొక్కజొన్న రకం వర్షాకాలము మరియు యాసంగికి అనుకూలమైన విత్తనం గా పేర్కొనబడింది 3122 . పలురకాల తెగుళ్ళను తట్టుకునే శక్తి ఉందన్నారు.జి కె 3122 నారింజ రంగు కలిగి సన్నటి బెండు తో ఉంటుంది అన్నారు.ఇతర రకాలతో పోలిస్తే అధిక దిగుబడి ఉంటుందని చెప్పడం జరిగింది. గ్రామానికి చెందిన రైతు.దాట్ల వెంకటేష్, మొక్కజొన్న క్షేత్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతు వెంకటేష్ మాట్లాడుతూ మన భూములకు నీటి ఎద్దడిని తట్టుకొని అధిక దిగుబడి వస్తుందని ఆశిస్తున్నాను .ఇలాంటి విత్తనాన్ని ఇచ్చిన గంగా కావేరి సీడ్స్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తగూడ మండల చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ క్షేత్ర ప్రదర్శనల్లో కొత్తగూడ డిస్ట్రిబ్యూటర్, నాగేంద్ర ఏజెన్సీస్, పబ్బ శ్రీనివాస్, డీలర్ ఊళ్లేంగుల సురేష్, ఏరియా మేనేజర్ మధుకృష్ణ , టెర్రిట్టరీ మేనేజర్ శంకర్, కంపెనీ ప్రతినిధి మహేందర్ పాల్గొన్నారు.

# గుడుంబా కేసులో మాజీ ఉప సర్పంచ్ బైండోవర్



ఇనుగుర్తి, అక్టోబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని తార్ సింగ్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని చంద్రు తండాకు చెందిన మాజీ ఉపసర్పంచ్ గుగులోత్ నరేష్ లలితలను గురువారం గుడుంబా కేసులో ఇనుగుర్తి తాహశీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేశారు.అధికారులు తెలియజేసిన వివరాల ప్రకారం గుడుంబాస్తావరాలపై ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు నిర్వహించిన దాడిలో గుగులోత్ నరేష్ లలిత అనే వ్యక్తుల నుండి 5 లీటర్ల నాటు సారాను అదేవిధంగా సారాను రవాణా చేయడానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని ఇనుగుర్తి మండల డిప్యూటీ తాహశీల్దార్ ఆకుల రవి ఎదుట బైండోవర్ చేశామని అన్నారు.

# రాష్ట్ర యోగ పోటీలకు మరిపెడ విద్యార్థుల ఎంపిక



**మరిపెడ,అక్టోబర్ 03,మేజర్ న్యూస్(సూర్య):**మహబూబాబాద్ జిల్లాలోని జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హై స్కూల్ లో ఆగస్టు 25 న జిల్లాస్థాయి యోగ కాంపిటేషన్ పోటీలు జరిగాయి.అందులో మరిపెడ పాఠశాలకు చెందిన విద్యార్థులు 10 నుండి 14 సంవత్సరాల విభాగంలో లోకేష్ మరియు ఆఫ్రిద్ ఏడవ తరగతి విద్యార్థులు పాల్గొని ద్వితీయ,తృతీయ స్థానాలు దక్కించుకొని,రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలు సంగారెడ్డి జిల్లాలో పటాన్ చెరువు ముదిరాజ్ భవన్లో అక్టోబర్ 4,5 వ తేదీలలో జరుగుతాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు,వ్యాయామ ఉపాధ్యాయులు రాజకుమారి,ఉపాధ్యాయ కార్యదర్శి రామ్మోహన్ బయగాని,ఉపాధ్యాయులు జనార్ధనా చారి,దేవుల, శ్రీశైలం,నెహ్రూ,స్వప్న, ప్రకాష్,శౌరి,రమేష్ రెడ్డి, లెనిన్,ప్రసాదరావు, సారయ్య,జహేదా బేగం, సురేష్,బాబురావు, రాజకుమారి,అనిత,సుధా, మంజు శ్రీ,పద్మ మరియు విద్యార్థినీ విద్యార్థులు విజేతలను అభినందించి, రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించాలని ఆశీర్వదించారు.

## పెండింగ్ ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం వెంటనే చెల్లించాలి : మోకుదెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్





దుగ్గొండి అక్టోబర్3( మేజర్ న్యూ స్ ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం బీసీ కాలనీ కి చెందిన ఎరుకొండ రాజమల్లు గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో తీవ్ర గాయాలతో పాటు చేయి విరగడం జరిగింది. విషయం తెలిసిన మోకుదెబ్బ రమేష్ గౌడ్ ఇంటి వద్ద చికిత్స పొందుతున్న రాజమల్లు గౌడ్ ను గురు వారం పరామర్శి చా రు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం లష్కర్ గూడ గ్రామం లో జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో గీత కార్మికులకు 7 కోట్ల రూపాయలు పెండింగ్ ఎక్స్ గ్రేషియా చెల్లించలేదన్నారు. అట్టి బకాయి మొత్తం చెల్లించడం జరుగుతుందని, దీని బాధ్యత బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ఇవ్వడం జరుగుతుందని ప్రకటించారు. తాటి చెట్లు ఎక్కి కాళ్ళు, చేతులు విరిగిన వారు 2677 మంది, శాశ్వతంగా వికలాంగులు ఐన వారు 1974 మంది, చనిపోయిన వారు 775 మంది ఉన్నారని ఆయన వివరించారు. నాటి నుండి నేటి వరకు చనిపోయిన వారికీ ఒక కోటి 35 లక్షల యాభై వేలు, ప్రమాద బారిన పడిన వారికీ 94 లక్షల 95 వేలు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంద న్నారు. ప్రభుత్వం ప్రకటించిన విదంగా గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్ గ్రేషియా నిధులు వెంటనే విడుదల చేయాలని ఆయన పేర్కొన్నారు. గాయపడిన రాజమల్లు గౌడ్ ప్రభుత్వం వెంటనే రాజమల్లు గౌడ్ హాస్పిటల్ ఖర్చులు 15 వేల రూపాయలు మంజూరు చేసి ఆదుకోవాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మోకుదెబ్బ మండల ఉపాధ్యక్షు

# కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీల మధ్య పొలిటికల్ వార్

**-పూర్తిస్థాయి కార్యాలయాలు మీరు ఏర్పాటు చేస్తారా మమ్మల్ని ఏర్పాటు చేయమంటారా?**

**-రెండు నెలల్లో పూర్తి చేస్తాం అన్న బడి పనుల మాట మరిచిపోయారా...?**

**-ఎమ్మెల్యేకు కేవలం పర్యటనకే పరిమితమైన ఇనుగుర్తి మండలం.**

**-బొబ్బిలి మహేందర్ రెడ్డి బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్**



ఇనుగుర్తి, అక్టోబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రములో బుధవారం మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన వాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు తిప్పి కొట్టారు.అనంతరం గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ ఉమ్మడి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నువ్వుర్తి మండలం ఏర్పాటు సమయంలో కొన్ని గ్రామాలు మండలంలో కలవమని మొండికేస్తే వారందరిని ఏక తాటిపై తెచ్చి మండలం తెచ్చుడో శంకర్ నాయక్ సచ్చుడో అనే నినాదంతో మండలాన్ని సాధించామన్నారు.ఇనుగుర్తి మండలం సాధించడానికి ఎంపీలు రవిచంద్ర,మాలోత్ కవిత,ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఎంతో కృషి చేశారని అప్పటి టిఆర్ఎస్,ఇప్పటి కాంగ్రెస్ నాయకులైన కొందరు వ్యాఖ్యానించారు.మండలానికి కోటి రూపాయల నిధులు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ నాయకులు చెబుతుంటే పాత చింతపండును కొత్త చింతపండుగా చెప్పినట్లు ఉందని ఎద్దేవా చేశారు.పాఠశాల సందర్శనకు వచ్చిన ఎమ్మెల్యే రెండు నెలల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించిన పనులు ఎందుకు పూర్తి కాలేదని,భారీ వర్షాలకు కుంగిపోయి కల్వర్టులను,రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే అన్ని కార్యాలయాలు ఏర్పాటు చేస్తామంటు మీడియా సమావేశంలో వాఖ్యానించిన మాటాలను ఎమ్మెల్యే మరిచిపోయారా అంటూ ప్రశ్నించారు.ఇనుగుర్తి మండలం ఎమ్మెల్యేకు కేవలం పర్యటనకే పరిమితమైందే తప్ప పనులలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉంది అన్నారు.పూర్తిస్థాయి కార్యాలయాలను,మండలానికి నూతన తహశీల్దార్ ను మీరు తీసుకోస్తారా,మమ్మల్ని తీసుకురంమంటారా అంటూ సవాల్ విసిరారు.ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న,గ్రామ బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బెతమల్ల చంద్రయ్య,మాజీ ఎంపీటీసీలు పింగళి రజిత శ్రీనివాస్,మంజుల మంగ్య నాయక్,మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి,మాజీ ఉప ఉపసర్పంచ్లు గుండ్రపల్లి దేవెందర్,గుగులోత్ నరేందర్ తో పాటు బూర రజిని కాంత్,జాటోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జమలాపురం దర్గాలో ఘనంగా గంధం పండుగ..



కేసముద్రం,అక్టోబర్ 3, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ పరిధిలోని జమలాపురం దర్గాలో హాజ్రత్ ఖాజా హసన్ బాబా సమాధి వద్ద అమావాస్య రోజున గురు మాతా సయ్యదా సకీన సందల్ (గందం పండుగ ) ఘనంగా నిర్వహించారు. ఈ పండుగలో దాదాపు 100 మంది భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.భక్తు లందరూ తమ గురు యొక్క మహిమలను కీర్తిస్తూ ఉదయం 4.00 గంటల వరకు సలాం , ఫాతేహా లు పఠించారు, కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి ఖాజా నసీరుద్దీన్ చిష్టి, నిజాముద్దీన్ చిష్టీ, ఖుతుబుద్దిన్ చిస్తీ,వజీర్ చిష్టీ,యాకూబ్ చిస్తి, నవాబ్ చిస్తి, నసీర్ చిస్తి, సర్వర్ చిస్తి, ఫయాజ్,గౌస్ చిస్తీ,సాజిద్,వహీద్ తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలతో పార్టీ నిబలోపేతం చేయాలి

**- సిపిఐ (ఎం) జిల్లా కమిటీ**

**కార్య వర్గ సభ్యులు అల్వల వీరయ్య**






**మరిపెడ,అక్టోబర్ 03,మేజర్ న్యూస్(సూర్య):**ప్రజా ఉద్యమాలతో పార్టీని బలోపేతం చేయాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అన్నారు.గురువారం మరిపెడ మండలం తాళ్ల ఉకల్ సీపీఐ (ఎం) గ్రామ శాఖ మహాసభ జరిగింది.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై వీరయ్య మాట్లాడుతూప్రపంచవ్యాప్తంగా వామపక్షాలకు ఆదరణ లభిస్తుందని,కమ్యూనిస్టు దేశాలైన చైనా,క్యూబా, వియత్నం,ఉత్తర కొరియా,లావోస్,శ్రీలంక దేశాలలో ప్రజలు ఇబ్బందులు లేకుండా కమ్యూనిస్టుల వైపు మొగ్గుచూపుతున్నారని తెలిపారు.ఇలాంటి అమెరికా దేశాల్లో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలు సాగుతున్నాయని,దేశంలో మతోన్మాద రాజకీయాలు పెరుగుతున్నాయని,వాటికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు వస్తున్నాయన్నారు.రానున్న ఐదు రాష్ట్రాలు ఎన్నికల్లో బిజెపి ఓటమి తప్పదని చెప్పారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఆరు హామీలు, మూడు గ్రూపులుగా ఉందని,హామీల అమలు చేయడంలో ప్రభుత్వ వైఫల్యం కనబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాణాల రాజయ్య.నల్లబోలు లక్ష్మారెడ్డి,పుల్లూరి దేవయ్య, పద్మ,లంజాపెల్లి లచ్చయ్య , రాములు,మురళి, తదితరులు పాల్గొన్నారు.శాఖ కార్యదర్శిగా పుల్లూరు దేవయ్యతాళ్ల ఉకల్ ,బురహాన్ పురం గ్రామాలకు సిపిఐ(ఎం) శాఖ కార్యదర్శిగా పుల్లూరు దేవయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## దసరా నవరాత్రి.. బాలా త్రిపుర సుందరిగా అమ్మవారు

**నవగ్రహాల రూపంలో అమ్మవార్లు...**





మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 03, మేజర్ న్యూస్(సూర్య):శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నంది నగర్,మారుతి హెూమ్స్ అపార్ట్మెంట్ నందు దుర్గామాత అమ్మవారు కొలువు దీరారు. గురువారం నిర్వాహకులు ఏర్పాటు చేసిన మండపాలలో దుర్గామాత అమ్మవార్లను ప్రతిష్టించారు. మొదటిరోజు బాల త్రిపుర సుందరి అవతారంలో దుర్గామాత అమ్మవారు దర్శనమిచ్చారు...

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఆదర్శవాణి విద్యార్థులు



దుగ్గొండి అక్టోబర్ 3( మేజర్ న్యూస్): గత నెల 30 వ తారీఖున జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ 14,17 బాలికల రెజ్లింగ్ పోటీలు నిర్వహించారు . ఈ పోటీలలో శ్రీ ఆదర్శవాణి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనారు.

ఎంపికైన క్రీడాకారులను ఉద్దేశించిశ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి మాట్లాడుతూ మన పాఠశాల నుండి రాష్ట్రస్థాయి కి ఎంపికైన క్రీడాకారులు సల్గరి అపర్ణ 58 కేజీల, లేంకాల వర్ష 46 కేజీల విభాగంలో జిల్లాలో మొదటి స్థాయిలో రాణించడం సంతోషదాయకమన్నారు. ఆటలలో ఎప్పుడు ముందుండాలని, ఆటలు ఆడడం వలన మానసిక స్థితి మెరుగు పడుతుంద ని, ఆలోచన చురుకుదనం పెరుగుతుందని అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. అలాగే విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని, మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను అభినందించారు. అనంతరం క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసి శాలువలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బిక్షపతి, ప్రిన్సిపాల్ మణికంఠ రవి, కోచ్ ఇటికాల దేవేందర్, పీటీలు అంజద్ పాష, విజయ్,సందీప్,చైతన్య ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలలో జిల్లా పేరు నిలబెట్టాలి

**వరంగల్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు**

**శానబోయిన రాజకుమార్**



దుగ్గొండి అక్టోబర్ 3 (మేజర్ న్యూస్ ): రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచి, వరంగల్ జిల్లా పేరు నిలబెట్టాలని వరంగల్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శానబోయిన రాజ్ కుమార్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా ధన్వాడ లో జరుగు రాష్ట్ర స్థాయి అండర్14,17 ఇయర్స్ బాలికల స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ పోటీలకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి 20 మంది క్రీడాకారులు పాల్గొనుచున్నారు. ఈ క్రీడాకారులకు వరంగల్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శానబోయిన రాజ్ కుమార్ క్రీడాకారులకు స్పోర్ట్స్ దుస్తులు అందచేశారు..వారిని ఉద్దేశించి రాజ్ కుమార్ మాట్లాడుతూ క్రీడాకారుల కు ప్రోత్సహం అందచేయడం లో రెజ్లింగ్ అసోసియేషన్ ఎల్లవేళలా ముందుటమని, రాష్ట్ర స్థాయి క్రీడాల్లో జిల్లా పేరు నీల బెట్టి మంచి ప్రతిభ తో జాతీయ స్థాయి క్రీడాలకు ఎంపిక కావాలని,వారికీ మా అసోసియేషన్ తరుపున సహాయ, సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి సుధాకర్, కోశాధికారి కందికొండ రాజు, కోచ్ ఇటుకాల దేవేందర్, ఫిజికల్ డైరెక్టర్ ఐలయ్య పాల్గొన్నారు.

# నిఘా నేత్రాలపై నిర్లక్ష్యం... నిఘా నీడలో లేని ఇనుగుర్తి

-ఇనుగుర్తి మండల కేంద్రంలో

ఉపయోగంలో లేని నిఘా నేత్రాలు.

-నెలలు గడుస్తున్న సీసీ కెమెరాలపై

నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు.

-రోజురోజుకీ పెరుగుతున్న నేరాలు.









ఇనుగుర్తి, అక్టోబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలో నేరాలను,అల్లర్లను అరికట్టడానికి మండలంలోని పలుచోట్ల నిఘా కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినప్పటికీ నిరుపయోగంగా పడి ఉన్నాయి. దోపిడి,దొంగతనాలు,హత్యలు,రహదారి ప్రమాదాలు,అక్రమ రవాణాలు తదితర నేర సంఘటనలకు సంబంధించి నిందితులను త్వరగా పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతుంటాయి.గత రెండు మూడు సంవత్సరాల క్రితం అప్పటి ఎస్సై రమేష్ బాబు గ్రామంలోని వద్దిరాజు కిషన్ మరియు సోదరుల సహాయ సహకారాలతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.ప్రస్తుతం వాటి నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో అవి పని చేయడం లేదు.దీంతో దొంగతనాలు,దోపిడీలు జరిగినా నిందితులను పట్టుకోవడం సమస్యగా మారుతుంది.ఇటీవలే మాజీ ఎంపీటీసీ రజిని కుమార్ ఇంట్లో దొంగతనం జరిగిన సంఘటన అందరికి తెలిసిందే.మండలంలో సీసీ కెమెరాలు పని చేయకపోవడంతో అక్రమ రవాణాలకు,మాదకద్రవ్యాలకు,మత్తుపానియాలకు,దొంగతనాలకు పాల్పడుతున్నారని పలువురు గ్రామస్తులు గ్రామసభలో వెల్లడించారు.ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి పాత కెమెరాలు ఉపయోగం లోకి వచ్చేలా మరమ్మత్తులు చేసి,మరికొన్ని ప్రాంతాలలో కొత్త సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తే మండలం అంతా సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటే ఎలాంటి నేరాలు,దొంగతనాలు,దోపిడీలు జరగకుండా ఉంటాయని గ్రామస్తులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

# గాంధీ మెడికల్ కాలేజ్ లో ఎం బి బి ఎస్ అడ్మిషన్ పొందిన మన్యం విద్య కుసుమం.

పులుసం శ్రీశాంత్ రామ



కొత్తగూడ, అక్టోబర్,03 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలం దుర్గారం గ్రామపంచాయతీ లోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ పులుసం సాంబయ్య -సుజాత దంపతుల చిన్న కుమారుడు పులుసం శ్రీశాంత్ రామ్ నీట్ లో మొదటి ప్రయత్నం లోనే 604 మార్కులతో ఆల్ ఇండియా ర్యాంక్ 72321 స్టేట్ యస్ టి ర్యాంక్ 456 సాధించి రౌండ్ వన్ వెబ్ కౌన్సిలింగ్ లో తెలంగాణ లోనే నెంబర్ వన్ ప్రతిష్టత్మాకమైన గాంధీ మెడికల్ కాలేజ్ సికింద్రాబాద్ లో సీటు సాధించి ఔరా అన్పించాడు. అతని నాన్న కుటంబ నేపథ్యం చూస్తే వారిది నిరుపేద కుటుంబం చిన్నప్పుడే నాన్నను కోల్పోయాడు కుటుంబ భారం అంత తన భుజస్కందల మీద వేసుకున్నాడు ఎన్నో ఒడి దడుకులు ఎదుర్కొన్నాడు అయినా చదువును వదిలి పెట్టకుండా పట్టువదలని విక్రమార్కుడు వలె పోరాడాడు నాన్న డాక్టర్ పులుసం సాంబయ్య వృత్తి రిత్యా జడ్పీ హెచ్ ఎస్ ఓటాయి పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ గా పనిచేస్తూనే మరోవైపు వన ప్రేమి-జన ప్రేమి స్వచ్ఛంద సేవా సంఘం వ్యవస్థపాక అధ్యక్షులు గా కొనసాగుతు ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలను, పర్యావరణ పరిరక్షణ కొరకు, అడవుల పెంపకం కోసం, ప్రతి వివాహ వేడుకలకు, ప్రతి పంక్షన్ కు హాజరై వారికి మొక్కను బహుమతి గా ఇస్తూ పర్యావరణ పరిరక్షణ అవగాహనా కార్యక్రమాలను మరియు స్వచ్ఛ మైన ఆక్సిజన్ లేనిదే మానవ మనుగడ కొనసాగదు అంటూ “గో గ్రీన్ టూ బ్రీత్ క్లీన్ అనే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు అతనికి గృహిణిగా ఉంటున్న అతని భార్య మణి సుజాత ప్రతి కార్యక్రమం లో పాలు పంచు కొంటూ చేయూత ఇస్తుంది. ఇలా అతనికి చిన్న నాటినుండే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని ఆదర్శనంగా తీసుకొని మనిషికి ప్రాణం ఉన్నంతవరకు చదువుతూనే ఉండి జ్ఞాన సమూపార్జన చేయాలనే కసి తో కాకతీయ విశ్వవిద్యాలయం నుండి డబుల్ పీజీ ఒకటి ఎం ఎ ఇంగ్లీష్ ఇంకొకటి ఎం .స్సీ ఎన్విరాన్మెంటల్ సైన్స్, బ్యాచలర్ అఫ్ ఎడ్యుకేషన్ పూర్తి చేశాడు. అలాగే అతని పెద్ద కుమారుడు అర్జున్ కూడా ఆచార్య యన్ జి రంగా విశ్వవిద్యాలయం బాపట్ల లో ఏజ్ బి . స్సీ తృతీయ సంవత్సరం చేదువుతున్నాడు. మొత్తం మీద తన ఇద్దరు కుమారులను ఉన్నత విద్యావంతులు గా తీర్చిదిద్దాడు. ఈ సందర్భంగా అతడు సభ్యసమాజానికి ఒక మెసేజ్ ఇచ్చాడు. ఒక పేరెంట్స్ గా మనం విద్యార్థులకు ఆస్థి అంతస్థులు కాదు మంచి జ్ఞానం, మంచి నడవడిక, నైతిక విలువలను, కష్ట పడే తత్వంను చిన్ననాటి నుండే నేర్పించాలని చూచించాడు. ఈ రోజు నా చిన్న కొడుకు గాంధీ మెడికల్ కాలేజీ లో సీట్ సాధించడం ఇది నా ఎన్నో సంవత్సరాల కల,కృషి, నా దీర్ఘ కాలి క ప్రణాళిక ఈ సందర్భంగా అతడు భావోధ్యానికి లోనై కళ్ల నుండి ఆనంద భాష్పాలు రాల్చాడు. ఇలా చిన్ననాటి నుండే డాక్టర్ అబ్దుల్ కలాం చెప్పినట్లుగా కలలు కనండి కలలను సాకారం చేసుకోండి అలాగే మంచి కార్యాచరణ ప్రణాళిక అలవర్చుకోండి అనే విషయాలు తన ఇద్దరి పిల్లలకు పదే పదే చెప్పుతూ అన్నో జిల్లా రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ల కు కుటుంబ సమేతంగా హాజరై తన ఇద్దరు కుమారులను మంచి విజ్ఞాన వంతులుగా తీర్చి దిద్దాడు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంపీ బలరాం నాయక్



ఇనుగుర్తి, అక్టోబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య):ఇనుగుర్తి మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గుజ్జునూరి రామతార,పింగిలి పద్మల కుటుంబాలను గురువారం ఎంపీ బలరాం నాయక్ పరామర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చిన సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు,అల్లం నాగేశ్వరరావు,సీతారాం రెడ్డి,మేకల వీరన్న,గంజి రాజేందర్ రెడ్డి,చిన్నాల కట్టయ్య,భైరు అశోక్,మండల,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు పోలీస్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళ... ఎస్ ఐ మురళీధర్ రాజ్..






కేసముద్రం, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 8న ఏ.బి ఫంక్షన్ హాల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు. గురువారం ఎస్ఐ మురళీధర్ రాజ్ మాట్లాడుతూ.. త్రెడ్జ్ ఐటీ గ్రూమింగ్ ఎక్సలెన్స్ కంపెనీ సౌజన్యంతో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 40కి పైగా కంపెనీలకు చెందిన హెచ్ఆర్ లు పాల్గొంటారని,రెండు వేలకు పైగా ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని తెలిపారు.ఉద్యోగానికి ఎంపికైన వారికి నెలకు కనీస వేతనం రూ.12 వేల నుంచి ఉంటుందని,10వ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లమో, ఐటిఐ, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ అండ్ ఫార్మసీ తదితర విద్యార్హత కలిగిన యువతీ,యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువతీ, యువకులు వాల్ పేపర్ లోని స్కానర్ ద్వారా స్కాన్ చేస్తే బయోడేటా ఫామ్ ఉంటుందని, అందులో ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎస్ ఐ తెలిపారు.మెగా జాబ్ మేళాకు హాజరయ్యే యువతీ,యువకులు తమ బయోడేటా ఫామ్ తో పాటు విద్యార్హతలకు సంబంధించిన జిరాక్స్ సర్టిఫికెట్స్ తో హాజరుకావాలని ఎస్ ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్



మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య):- రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె. హైమవతి, ఐఏఎస్‌హాగురువారం మహబూబాబాద్ గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల తీవ్రత, మందుల సరఫరా, వైద్యుల లభ్యత, అందుబాటులోని పడకలు, వైద్య సేవలు, రిపోర్టింగ్ విధానం, ల్యాబ్ పరీక్షలు నిర్వహిస్తున్న తీరు సహా వివిధ అంశాలను పరిశీలించారు. అలాగే ఆసుపత్రులలోని అన్ని విభాగాలను సందర్శించారు. జనవరి నుండి సెప్టెంబర్ వరకు నమోదైన డెంగ్యూ, మలేరియా వివరాలను, ఖాళీగా ఉన్న డాక్టర్ల మరియు సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. పేషెంట్ లకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అంతే కాకుండా హెచ్ఐవి స్క్రీనింగ్ కోసం ఆయుష్ మాన్ ఆరోగ్య మందిరం లో పనిచేసే యం యల్ హెచ్ పి లు చేయాలనీ ఒక వేళ పాజిటివ్ గా నిర్ధారణ జరిగితే జిల్లా కేంద్రం లోని ఐ సి టి సి సెంటర్ కి పంపించి కౌన్సిలింగ్ ఇప్పించాలని ఆమె పేర్కొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బ్రతుకమ్మ సంబరాలు





మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య):– బతుకమ్మ పండుగ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్వీ టవర్స్ నందు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు, సాహితీ శ్రీనివాస్ అధ్యక్షతన, జిల్లా సమతా కన్వీనర్ వై ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొనిన రిటైర్డ్ ప్రిన్సిపల్ ప్రతాపని మంగళపతి రావు మాట్లాడుతూ ఆడపిల్లను పుట్టనిద్దాం, పెరగనిద్దాం, ఎదగనిద్దాం అనే అభిప్రాయంతో జనవిజ్ఞాన వేదిక పనిచేస్తుందని,హొపురుషులకు సమానంగా స్త్రీలకు సమాన అవకాశాలు ఇస్తూ ప్రోత్సహించాలనే ఉద్దేశ్యాన్ని తెలపడానికిహొ బ్రతుకమ్మ సంబరాలను జెవివి నిర్వహిస్తుందని తెలిపారు. పర్యావరణాన్ని, ప్రకృతిని మనిషి ఏ విధంగా ధ్వంసం చేస్తున్నాడనే విషయాన్ని తెలియజేస్తూ, మహిళలు పేర్చిన బతుకమ్మలలోని తంగేడు, చామంతి, గులాబీ వంటి ఒక్కో పూవు ఎలాంటి ఔషధ గుణాలను కలిగి ఉన్నాయో వివరించారు. బతుకమ్మలహొపుష్పాలను నీటిలో నిమజ్జనం చేయడం ద్వారా వాటి ఔషధ గుణాల వలన కొత్తగా వచ్చిన నీరు శుద్ధి అవుతుందని తెలిపారు. మహిళలు అందరూ ఒకేచోట ఆడటం వలన సంబంధ బాంధవ్యాలు మెరుగుపడడమే కాకుండా, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, కలిసి మెలిసి ఉండడం వల్ల లాభం తెలుస్తుందని, ఒకరికొకరు తోడ్పాటు అందించుకోవడం ఉంటుందని, కోలాటం, పాటలు, అలంకరణ వంటి అంశాలలో ప్రావీణ్యం కనబరుస్తూ ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడే బాధ్యతను ప్రతిఒక్కరం తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా, మహిళలు పేర్చిన బతుకమ్మలకుహొపోటీ నిర్వహించారు. ఈ పోటీలకు కూరాకుల శ్రీవాణి, స్కూల్ అసిస్టెంట్, సోషల్ స్టడీస్,హొ. ప్రఫుల్ల, ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, కాసాని మౌనిక, అడ్వకేట్ జడ్జిలుగా వ్యవహరించారు. మొదటి బహుమతి నాళ్ళ నీరజ ప్రకాశ్, రెండవ బహుమతి కాంపాటి చంద్రకళ మహేందర్, మూడవ బహుమతి కొత్త ప్రేమలత వెంకటరెడ్డిలు గెలుచుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, తడకడమళ్ళ బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి, చొప్పరి శ్రీనివాస్, కోశాధికారి ఇమ్మడి సునిత, చెకిముకి కన్వీనర్ ఆగుర్తి సురేష్, పర్యావరణ కన్వీనర్ జంపాల యాకయ్య, ఆరోగ్య విభాగం కన్వీనర్, తేలుకుంట్ల సునిత, విద్యార్థి కార్యకర్త వరలక్ష్మీ, యస్. వి. టవర్స్ అధ్యక్షులు లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి నాళ్ల ప్రకాశ్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య సొసైటీ ఆధ్వర్యంలో చేప పిల్లల విడుదల, చేపల పెంపకంలో కాంట్రాక్టర్ వ్యవస్థ లేదు, లాభాలను సంఘ సభ్యులందరికీ సమానంగా పంపిణీ చేస్తాం,లి 9 నెలల వరకు మత్స్య కార్మికులు ప్రాజెక్టులో చేపల వేటకు దిగవద్దు, మత్స్య సొసైటీ చైర్మన్ గండి రాజమౌళి





శాయంపేట, అక్టోబర్ 03,( సూర్య న్యూస్ ) : మండలంలోని పెద్దకొడపాక రెవెన్యూ శివారు పరిధిలోని చలివాగు ప్రాజెక్టులో మత్స్య సొసైటీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం రూ. 12 లక్షల విలువ గల ఆరు లక్షల చేప పిల్లలనుహొసొసైటీ చైర్మన్ గండి రాజమౌళి, పాలకవర్గ డైరెక్టర్లు, సంఘ సభ్యుల సమక్షంలో విడుదల కార్యక్రమం చేపట్టగా ముఖ్యఅతిథిగా ఎస్సై ప్రమోద్ కుమార్ పాల్గొని చేపలను పోశారు. చలివాగు ప్రాజెక్టులో చేపలు పట్టే మత్స్య కార్మిక సభ్యులు ప్రాజెక్టును చేపల కాంట్రాక్టర్ కు ఇవ్వవద్దని ఇటీవల ప్రకటనలు జారి చేశారు. దీనిపై స్పందించిన సొసైటీ చైర్మన్ రాజమౌళి పాలకవర్గ సభ్యులు, సంఘ సభ్యులతో మాట్లాడి సొసైటీ ద్వారానే 30 లక్షల రూపాయలను రుణాలు తీసుకుని వచ్చి చేపలను ప్రాజెక్టులో పోయాలని తీర్మానించుకున్నారు. ఈ తీర్మానం మేరకు గురువారం ఆరు లక్షల చేప పిల్లలను ప్రాజెక్టులో విడుదల చేశారు. అతి త్వరలో మరిన్ని పిల్లలను విడుదల చేస్తామని చైర్మన్ రాజమౌళి తెలిపారు. ప్రాజెక్టును చేపల కాంట్రాక్టర్కు ఇచ్చే ప్రసక్తే లేదన్నారు. సంఘ సభ్యులు కట్టిన రుసుము ప్రకారం 13 గ్రామాలకు చెందిన 1276 మంది సంఘ సభ్యులకు చేపల ద్వారా వచ్చే ఆదాయాన్ని సమానంగా పంచి ఇస్తామని భరోసా ఇచ్చారు. మూడు రకాల చేపపిల్లలను బొచ్చే, రవ్వ, మెరిగే చేపలను ప్రాజెక్టులో పోసామని, 9 నెలల వరకు మత్స్య కార్మికులు ఎవ్వరూ ప్రాజెక్టులో చేపల వేటకు వెల్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు. సంఘ సభ్యుల అభివృద్ధి కోసమే పాలకవర్గం పనిచేస్తుందని చైర్మన్ రాజమౌళి తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు ఐరబోయిన రాజు, ప్రధాన కార్యదర్శి మోరే నరేష్, డైరెక్టర్లు కుక్కల తిరుపతి, పల్లెబోయిన సురేష్, కుక్కల ఆనంద్, ఐరబోయిన తిరుపతి, మాజీ డైరెక్టర్ లు కూరాకుల శ్రీధర్, పల్లెబోయిన సదయ్య, 13 గ్రామాల సంఘ సభ్యులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

## సర్వపూర్ లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ సర్వే ప్రారంభం... సర్వేను పరిశీలించిన ఆర్డిఓ నారాయణ..

పరకాల రూరల్ అక్టోబర్ 3 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ సర్వే గురువారం సాయంత్రం నడి కూడ మండలం సర్వాపూర్ గ్రామంలో మూడు సర్వే బృందాలతో పైలెట్ సర్వే ప్రారంభం కావడం జరిగింది . ఈ సర్వే మూడవ తేదీ నుండి 8వ తేదీ వరకు గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని ఆదివారం సెలవు ఉండడం జరుగుతుందని గ్రామ ప్రజలు సహకరించాలని తెలిపారు. పైలెట్ సర్వే జరుగుతున్న తీరును పరకాల రెవెన్యూ డివిజన్ అధికారి నారాయణ పరిశీలించారు. సర్వాపురం గ్రామంలో పైలెట్ సర్వే టీం లీడర్లు ఎంపిడివో శ్రీనివాస్, తహసీల్దార్ నాగరాజు, ఎంపివో చేతన్ కుమార్ రెడ్డి లను నియమించడం జరిగింది ఆర్డీవో నారాయణ సర్వేపై టీం లీడర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీం కు ఐదుగురు చొప్పున సభ్యులతో సర్వే చేయడం జరుగుచున్నది. తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావ్య,సర్వే సిబ్బంది శంకర్, నాగరాజు, కల్పన, లీల, హరిత పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ ను సన్మానించిన సిఐ బాబురావు, ఎస్సై పి కుశ కుమార్.



కొత్తగూడ అక్టోబర్ 03 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండలం మొండ్రాయిగూడెంలో బుధవారం రోజున ఉరుములు మెరుపులతో కురిసిన వర్షంలో పిడుగుపాటుకు గురై గాయాలపాలు అయిన బానోతు బాలు కొత్తగూడ ప్రైమరీ సెంటర్ నుండి నర్సంపేట పట్టణంలోని ఏరియా ఆసుపత్రికి 18 నిమిషాలలో చేరవేసి బానోతు బాలు ప్రాణాలను కాపాడిన ఆటో డ్రైవర్ భూక్య సురేష్ ను సి ఐబాబురావుసన్మానించారు సిఐ మాట్లాడుతూ కొత్తగూడ మండలం చాలా పెద్ద మండలం సక్రమంగా సౌకర్యాలు లేక చాలామంది ఇబ్బంది పడుతున్నారని మీకేమైనా సమాచారం ఉంటే ఆటో డ్రైవర్లు వారిని వెంటనే కాపాడాలని ఈమధ్యకాలంలో రోడ్ల పైన ఎక్కువ యాక్సిడెంట్లుజరుగుతున్నాయి . మీరు వెళ్లే సమయంలో ఎవరికైనా ప్రమాదం ఉంటే వెంటనే వారిని ఆసుపత్రికి తరలించాలి. మీరు కాపాడే ప్రాణాలు వారి కుటుంబాన్ని కాపాడినవాళ్ళుఅవుతారన్నారు. కొత్తగూడ నుండి నర్సంపేట వరకు గతుకుల రోడ్డు ఉన్నప్పటికీ తన ఆటోను చాకచక్యంగా నడుపుకుంటూ ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన డ్రైవర్ గుగులోతు సురేష్ ను సీఐ బాబురావు ఎస్ఐ కుశ కుమారు సన్మానించారు. ముసలమ్మ ఆటో యూనియన్ సభ్యులను అభినందించారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా -పరకాల మాజి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



సంగెం, అక్టోబర్ 03, మేజర్ న్యూస్బిఅర్ఎస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారిని ఆదుకుంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గంలోని సంగెం మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు కోడూరు సదయ్య తండ్రి కోడూరు మల్లయ్య కొద్దిరోజుల క్రితం మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం మల్లయ్య స్వగృహనికి చేరుకొని కుటుంబ సభ్యులను చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. అనంతరం వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి మల్లయ్య మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటు కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ఇటీవల మృతిచెందిన బిట్ల రాజేశ్వర్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## స్వశక్తితో బ్రతకలేని ఎంతో మందికి మల్లికాంభ మనోవికాస కేంద్రం ఆదర్శం

### ప్లాస్టిక్ రహిత సంచులు వినియోగించాలి

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి







హనుమకొండ అక్టోబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య) మల్లిఖాంబా మనోవికాస కేంద్రంలో అంగవైకల్యం కలిగిన పిల్లలు తమలో ఉన్న నైపుణ్యంతో తయారుచేస్తున్న ప్లాస్టిక్ రహిత సంచులు తయారీ యూనిట్ కేంద్రాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. పిల్లలలో ఉన్న నైపుణ్యాన్ని చూసి ఎమ్మెల్యే మంత్రముగ్ధులయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూసమాజంలో అన్ని ఉండికూడా స్వశక్తితో బ్రతకలేని ఎంతో మందికి మల్లికాంభ మనోవికాస కేంద్రం పిల్లలు ఆదర్శమని అన్నారు. క్లాత్ తో కూడిన బ్యాగులను తమ సహస్రలతో చేయడం పట్ల ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. మహానగరంలోని ప్రముఖ వ్యాపార(కూరగాయల మార్కెట్, చిరు వ్యాపార సముదాయలు )కేంద్రలలో ఉపయోగించేలా ప్రచారం చేయాలనీ ఎమ్మెల్యే కోరారు. ప్లాస్టిక్ రహిత సంచులు ఉపయోగించడం వలన పర్యావరణాన్ని కాపాడిన వాళ్ళం అవుతామని వెల్లడించారు. బతుకమ్మ సందర్భంగా కేంద్ర ఆవరణలో పిల్లలు అందరు బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా మల్లిఖాంభ మనోవికాస కేంద్ర నిర్వాహాకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ బొంత సుజాత సారంగం, డివిజన్ అధ్యక్షులు వల్లెపు రమేష్, మాజీ కార్పొరేటర్ అబూబాకర్, టీపీసీసీ సోషల్ మీడియా నేహాల్ మరియు మల్లికాంబ మనోవికాస చైర్మన్ రామ్ లీలా, సదానందం, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వపూర్ లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ సర్వే ప్రారంభం...

### సర్వేను పరిశీలించిన ఆర్డిఓ నారాయణ..





పరకాల రూరల్ అక్టోబర్ 3 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ సర్వే గురువారం సాయంత్రం నడి కూడ మండలం సర్వాపూర్ గ్రామంలో మూడు సర్వే బృందాలతో పైలెట్ సర్వే ప్రారంభం కావడం జరిగింది . ఈ సర్వే మూడవ తేదీ నుండి 8వ తేదీ వరకు గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని ఆదివారం సెలవు ఉండడం జరుగుతుందని గ్రామ ప్రజలు సహకరించాలని తెలిపారు. పైలెట్ సర్వే జరుగుతున్న తీరును పరకాల రెవెన్యూ డివిజన్ అధికారి నారాయణ పరిశీలించారు. సర్వాపురం గ్రామంలో పైలట్ సర్వే టీం లీడర్లు ఎంపిడివో శ్రీనివాస్, తహసీల్దార్ నాగరాజు, ఎంపివో చేతన్ కుమార్ రెడ్డి లను నియమించడం జరిగింది ఆర్డీవో నారాయణ సర్వేపై టీం లీడర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీం కు ఐదుగురు చొప్పున సభ్యులతో సర్వే చేయడం జరుగుచున్నది. తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావ్య, సర్వే సిబ్బంది శంకర్, నాగరాజు, కల్పన, లీల, హరిత పాల్గొన్నారు.

## కనకదుర్గామాతా ఆలయంలో మంత్రి కొండా సురేఖ పూజలు





గీసుగొండ అక్టోబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య) నర్సంపేట రోడ్ ప్రధాన రహదారిలో కొలువైన కనకదుర్గామాతా దేవాలయంలో శ్రీదేవీ శరన్నవరాత్రులు ఉత్సవాలను పురస్కరించుకుని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖకు ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. నిర్వాహకులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మంత్రి సురేఖ పాల్గొన్నారు. అమ్మవారి దయతో ప్రజలకు మంచి జరగాలని మంత్రి సురేఖ ప్రార్థించారు. కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ సత్య శారద తదితరులు పాల్గొన్నారు.

## హాస్యాస్పదంగా కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు....

### రాబోయే పదవులు మాకే అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు....




పరకాల రూరల్, అక్టోబర్ 3, మేజర్ న్యూస్:పరకాల పట్టణ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన కూడలి వద్ద ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు హాస్యాస్పదంగా ఉన్నాయి. ఎన్నికల సమయం దగ్గర పడలేదు ఎన్నికలు కాలేదు కానీ పదవులు రాకముందే కాబోయే పదవుల నామకరణాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం పై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పట్టణ ప్రజలు పలువురు విశ్వసనీయంగా చర్చించుకుంటున్నారు. ఇదేమిటి వింతగా పరకాల ప్రధాన కూడలిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పరకాల నియోజకవర్గం అధిష్టానం అవసరం లేకుండానే వారి పదవులను వారే నిర్ణయించుకొని కాబోయే ఈ పదవి నాదే అంటూ కుర్చీపై కర్చీఫ్ వేసినట్లుగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం ఇదేమిటని నవ్వుకుంటున్నారు. ఈ ఫ్లెక్సీలు వెలిసినప్పటినుండి పరకాలలో ఎవరి పదవి వారు ఎంచుకోవచ్చా అధిష్టానంతో సంబంధం లేదా అనే విధంగా కాంగ్రెస్ పార్టీ లో పనిచేసే కార్యకర్తలతో సహా చర్చించుకుంటున్నారు..

## తీవ్ర మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య





నెల్లికుదురు అక్టోబర్ 3 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని నైనాల గ్రామానికి చెందినఏర్పుల వెంకటమల్లు లారీ డ్రైవర్ గా పని చేస్తుండగ గత నాలుగు నెలల క్రితంచేతులపై రాళ్లు పడగ ఎడమ చేతికి గాయమై తీసివేయవలసి వచ్చిందని, ఎటు వెళ్లకుండా ఇంటికివద్దనేఉండవలసి రావడంతో తీవ్రమైన స్థాపానికిగురై గురువారం ఆత్మహత్య చేసుకున్నారని ఎస్సై రమేష్ బాబు తెలిపారు. ఘటన స్థలానికి వెళ్లినపోలీసులు మృతుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అనంతరం విషయం తెలుసుకున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి వెంకట మల్లు మృతదేహాన్ని సందర్శించి, నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులనుఓదార్చి కాంగ్రెస్ ప్రభుత్వంకుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## నిరుద్యోగులకు పోలీస్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళ..

### నిరుద్యోగ యువత వినియోగించుకోవాలి.

### రవాణా సౌకర్యం కల్పిస్తామన్న గూడూర్ సిఐ బాబురావు

### కొత్తగూడ, ఎస్ఐ పి కుశ కుమార్.








కొత్త గూడ, అక్టోబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 8న ఏ.బి ఫంక్షన్ హాల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, కొత్త గూడ,ఎస్ఐ పి కుశ కుమార్ తెలిపారు. గురువారం ఎస్ఐ పి కుశకుమార్,మాట్లాడుతూ.. త్రెడ్జ్ ఐటీ గ్రూమింగ్ ఎక్సలెన్స్ కంపెనీ సౌజన్యంతో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 40కి పైగా కంపెనీలకు చెందిన హెచ్ఆర్,లుపాల్గొంటారని,రెండు వేలకు పైగా ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని, ఉద్యోగానికి ఎంపికైన వారికి, నెలకు కనీస వేతనం రూ, 12వేలనుంచి ఉంటుందని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లమో, ఐటిఐ, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ అండ్ ఫార్మసీ తదితర విద్యార్హత కలిగిన యువతీ,యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ కుశ కుమార్ తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువతీ, యువకులు వాల్ పేపర్ లోని స్కానర్ ద్వారా స్కాన్ చేస్తే బయోడేటా ఫామ్ ఉంటుందని, అందులో ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎస్ ఐ తెలిపారు.మెగా జాబ్ మేళాకు హాజరయ్యే యువతీ,యువకులు తమ బయోడేటా ఫామ్ తో పాటు విద్యార్హతలకు సంబంధించిన జిరాక్స్ సర్టిఫికెట్స్ తో హాజరుకావాలని ఎస్ ఐ కుశ కుమార్ తెలిపారు.అనంతరం,గూడూరు సిఐ బాబురావు మాట్లాడుతూ..ఆసక్తి గల నిరుద్యోగ యువకులు, గూడూరు కొత్తగూడ గంగారం పోలీస్ స్టేషన్ల నందు మీ పేర్లు ముందుగా అనగా నేటి నుండి నమోదు చేసుకోగలరు. నమోదు చేసుకున్న వారికి ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని గూడూరు సిఐ బాబురావు తెలియజేశారు.

## మైనర్ డ్రైవింగ్ చేసే వారిపై తల్లిదండ్రులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటాం

### మైనర్ డ్రైవింగ్ చట్టప్రకారం నేరం

### కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదం మాత్రమే

### ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్





మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 03, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడ్,డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, విత్ అవుట్ హెల్మెట్,నెంబర్ ప్లేట్ లేను వాహనాల పై జిల్లా పోలీసుల స్పెషల్ డ్రైవ్. జిల్లా వ్యాప్తంగా 128 కేసులు నమోదు చేయడం జరిగింది.

మైనర్ డ్రైవింగ్ చేసే వారికి, వాహనాలు ఇస్తే తల్లిదండ్రులకు పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందిదసరా పండగ సందర్భంగా పాఠశాల సెలవలు రావడంతో మైనర్ బాలురు ద్విచక్ర వాహనాల పై మొజుతో తెలిసి తెలియని డ్రైవింగ్ తో ప్రమాదలకు కారణం అవుతున్నారు. మైనర్ డ్రైవింగ్ వల్ల ఎంతోమంది పిల్లలు చనిపోవడం క్షతగాత్రులు కావడం జరుగుతుంది. అల్లారు ముద్దుగా పెంచుకున్న పిల్లలను ఎంతో కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులు త్రివ మానసిక క్షోభకు గురవుతున్నారు. ఎంతమంది వచ్చి ఓదార్చిన వారి కుటుంబానికి జరిగిన నష్టాన్ని ఎవరూ పూరించలేరు. ఇలాంటి సంఘటనలు జరగకుండా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మైనర్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవంగ్, రాష్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

స్కూల్లలో కాలేజీలలో విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనల మైనర్ డ్రైవింగ్ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఒక రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని చిన్నాభిన్నం చేయడం జరుగుతుందని కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమని, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని వాహనాలు ఇచ్చి వారిని ప్రోత్సహించవద్దని తల్లిదండ్రులకు సూచించారు.ఏదైనా జరగరాని సంఘటన జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడే బాధపడే వలసి వస్తుందని చిన్నప్పటినుండి అల్లారు ముద్దుగా పెంచుకున్న పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటు ఏర్పడుతుందన్నారు.మైనర్లకు వారి కుటుంబ సభ్యులు మరియు తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు ఇవ్వవద్దని వాహనాలు ఇచ్చే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా దేవినవరాత్రి ఉత్సావాలు ప్రారంభం



తొర్రూరు అక్టోబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూరు పట్టణం లో అమ్మవారి దేవి నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభం అయ్యాయు. పట్టణంలోని శ్రీ వాసవి మాత దేవస్థాన కమిటీఅధ్వర్యంలో గురువారం ఉదయం విఘ్నేశ్వర పూజ,కలశస్థాపన ,పంచామృతఅభిషేకాలు,తీర్థప్రసాదవినియోగంచేశారు.ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు,చలువాది సత్యనారాయణ,ప్రధానకార్యదర్శి ఉప్పల నాగేశ్వర్రావులు మాట్లాడుతూ గత 20సం.లకు పైగా ఆలయంలో అశ్వియిజ మాసం శు.పాడ్యమి నుండి సు.దశిమి వరకు నవరాత్రి ఉత్సవాలు ఆర్యవైశ్యుల మాతను శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తూ అమ్మవారిని తొమ్మది రోజులు ప్రత్యేక అలంకరణ ఆలంకరణ చేయడం జరుగుతుందని తెలిపారుగురువారం రోజున శ్రీ బాలాత్రిపురసుందరి దేవిగా అలంకరిన్చి కౌమారి బాలికను త్రిపురసుందరిగా బావిస్తూ పూజించారు.నేడు గాయత్రి దేవిగావాసవిమాతను పూజించనున్నట్లు తెలిపారు.తొమ్మిది రోజులు జరిగే పూజకు భక్తులు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో అనుపమ.,రాజేశ్వరి,అన్నపూర్ణ,చంద్రకళ,సరిత,రమేష్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు అన్నారం రోడ్డు కు ఉన్న భద్రకాళి మందిరం వద్ద కూడా నవరాత్రులు నిర్వహిస్తున్నట్లు పురోహితులు వెన్నప్ప సంతోష్ శర్మ తెలిపారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డుల ఆధారంగానే రేషన్ కార్డులు

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





**కాజీపేట, అక్టోబర్ 03, మేజర్ న్యూస్,** ఫ్యామిలీ డిజిటల్ కార్డుల ఆధారంగానే రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని వరంగల్ వెస్ట్ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.గురువారం కాజీపేట 48 వ వార్డులోని రామాలయం వీధిలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే ను ప్రారంభించి మాట్లాడుతూ వరంగల్ వెస్ట్ నియోజకవర్గం లోని 48 వ వార్డు, పదవ వార్డుల ను పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించి ఇక్కడ నుంచే సర్వే ప్రారంభించినట్లు తెలిపారు.ఈ డిజిటల్ కార్డుల వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని వీటి ద్వారా ప్రభుత్వానికి చాలా సమాచారం అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రజలకు ఏదైనా పథకం ఇవ్వాలన్నప్పుడు వీటి ఆధారంగానే అందించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి చాలా శ్రద్ధ తీసుకుంటూ త్వరగా కార్డులు జారీకి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ 48 వ వార్డులో సర్వే ప్రారంభించినట్లు, ఈ వార్డులో లిస్టులో ఉన్న కుటుంబాల వివరాలు ప్రింట్ చేసి ఇవ్వడం జరిగిందని, వీటి ప్రకారం చనిపోయిన వారిని తీసివేస్తూ కుటుంబంలో జన్మించిన, కొత్తగా వచ్చిన వారిని చేర్చడం జరుగుతుందని తెలిపారు. అలాగే కొత్తగా షిఫ్ట్ అయిన కుటుంబాల వివరాలను చేర్చడం జరుగుతుందని కుటుంబంలో సీనియర్ అయిన మహిళ ను కుటుంబ పెద్దగా పరిగణించి కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. తాళాలు వేసి ఉంటే లేదా సర్వే వారు వచ్చినప్పుడు లేనివారి వివరాలను అవార్డులో ఒకచోట సర్వే చేసిన చేసే వారిని ఉంచడం జరుగుతుం దని వారు సర్వే చేసే వారి దగ్గరికి వచ్చి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ కార్డులు ఇవ్వాలని ఉద్దేశంతో ఉం దని దానిని మీరందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జి డబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ వరంగల్ వెస్ట్ నియోజకవర్గంలో 48, 10 వార్డులను పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించటం జరిగిందని, ఈ సర్వే కొరకు 12 టీంలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, కాజీపేట తహసిల్దార్ బా వ్ సింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిళ్ళ దొంగను పట్టుకున్న పోలీసులు

-10 ద్విచక్ర వాహనాలు స్వాధీనం.

-వాటి విలువ రూ. 4,30,000/-

అపరిచిత వ్యక్తుల నుండి బైక్ లు కొనుగోలు చేయవద్దు

-డీఎస్పీ తిరుపతి రావు





మహబూబాబాద్ అక్టోబర్3,మేజర్ న్యూస్(సూర్య):మోటార్ సైకిళ్ళ దొంగను మహబూబాబాద్ పోలీసులు చాకచక్యంగాపట్టుకున్న ట్లు డిఎస్పీ తిరుపతి తెలిపారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మహబూబాబాద్ టౌన్ ఎస్ హెచ్ ఓ పెండ్యాల దేవేందర్ ఆదేశాల మేరకు, ఎస్సై .విజయ్ కుమార్ వారి సిబ్బందితో మహబూబాబాద్ పట్టణంలో సాలార తండ శివారులో వాహనాల తనిఖి చేస్తుండగా ఒక వ్యక్తి మోటార్ సైకిల్ పై కురవి నుండి వస్తూ, పోలీస్ వారిని చూసి బండిని రోడ్ పక్కకు పడివేసి, పారిపోతుండగా అతన్ని గమనించిన పోలీసులు వెంటపడి పట్టుకున్నారు.అతనిని విచారించగా తన పేరు ధరావత్ భావ్ సింగ్ ధరావత్ తండ, నారాయణపూర్, కురవి మండల%శీ%, మహబూబాబాద్ జిల్లా అని చెప్పారన్నారు.తను గత కొద్ది నెలల నుండి మహాబుబాబాద్ ప్రబుత్వ హాస్పిట్ లో, నెహ్రు సెంటర్ లో, కురవి వీరబద్ర స్వామి గుడి వద్ద మరియు చుట్టు పక్కల తాళం వేసిన 10 మోటార్ సైకల్ లను దొంగిలించి, వాటిలో 6 మోటార్ సైకిల్ లను తక్కువ ధరకు అమ్ముకున్నాడన్నారు. ఇంకా తన వద్ద 4 మోటార్ సైకిల్ లు ఉన్నాయని పోలీసులకు విచారణలో తెలిపాడు.నిందుతుని నుండి మోటార్ సైకిల్ లను కొన్న 6 గురు వ్యక్తులను కూడా అరెస్ట్ చేసునట్లు డిఎస్పీ తెలిపారు. సదరు నిందుతున్ని భార్య గత కొన్ని నెలల క్రితం వదిలి పెట్టి పోయినందున ఎలాంటి పని చేయకుండా, దొంగతనాలకు అలువాటుపడి బైక్ లను దొంగతనం చేసి, వాటిని అమ్మి వచ్చే డబ్బులతో త్రాగి జల్సాలు చేస్తున్నాడన్నారు.

పోలీస్ వారి హెచ్చరిక

దొంగల నుండి లేక కొత్త వ్యక్తుల నుండి లేక అపరచితులనుండి తక్కువ ధరకు మోటార్ సైకిల్ వస్తున్నాయి అని దురాశ తో ఎవరైనా దొంగ వస్తువులను కొనుగోలు చేస్తే వారి పై చట్ట రిత్య చర్య తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. ఈ కేసులో నిందితులను చాకచక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ సీఐ, ఎస్.ఐ మరియు వారి సిబ్బందిని రివార్డ్ లతో డిఎస్పీ అభినందించారు.

# పోషకాహారం మనిషికి అమృతం లాంటిది.

-అంగన్వాడీ ద్వారా అందే పౌష్టికాహారాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలి.

-శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క









మంగపేట, అక్టోబర్ 3, సూర్య(మేజర్ న్యూస్):పోషకాహారం మనిషికి అమృతం లాంటిదని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు చిన్నారుల్లో పోషణ లోపాన్ని అరికట్టడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నందున అంగన్వాడీ ద్వారా అందే పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క రాష్ట్ర ప్రజలను కోరారు. గురువారం మంగపేట మండల కేంద్రం లోని రైతు వేదిక వద్ద మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ములుగు ఆధ్వర్యం లో "పోషణ్ – మా" సంబరాల జిల్లా స్థాయి ముగింపు వేడుకలలో మంత్రి సీతక్క హాజరై మాట్లాడుతూ సమాజం ఎంత నాగరికంగా అభివృద్ధి చెందుతున్నదో, అంతగా కలుషితం అవుతున్నదని, ఈ సృష్టిలో కలుషితం కానీ పదార్థం ఏమైనా ఉంటే అవి కేవలం తల్లి పాలు మాత్రమే అని అన్నారు. అంత స్వచ్ఛమైన తల్లి పాలు, ముఖ్యంగా ముర్రుపాలు బిడ్డకు అమృతం వంటివని, అవి బిడ్డకు నిండు నూరేళ్ళ భవిష్యత్తును ఇస్తాయన్నారు. ములుగు జిల్లా అత్యధికంగా మారుమూల గ్రామాల గిరిజన గూడేలను కలిగి ఉన్నదని, ఈ ప్రాంతాల్లోని అత్యధిక జనాభాకు ఆరోగ్యపరమైన అక్షరాస్యత చాల ముఖ్యం అని అభిప్రాయ పడ్డారు. తల్లి పాల ప్రాముఖ్యత, చక్కని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం లో పౌష్టికాహారం గొప్పదనం గురించి ఐసీడీఎస్ ద్వారా ఈ నెల రోజులు పోషణ మా సంబరాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. గ్రామ స్థాయిలో అంగన్వాడీలు గృహ సందర్శన చేసి ప్రభుత్వం ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని వారు మాత్రమే వివియోగించుకునేలా వాటి ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు. అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ద్వారా తెలంగాణ ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా నాణ్యమైన పౌష్టికాహారం తో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను 6 సం. ల లోపు వయస్సున్న చిన్నారులకు అందిస్తుందని అన్నారు. తల్లి తండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు ప్రతీ రోజూ పంపడం వల్ల అక్కడ కృత్యాల రూపంలో బోధించే విద్య ద్వారా పిల్లల్లో సృజనాత్మకత పెరుగుతుందని అలాగే పౌష్టికాహారం ద్వారా వారు ఆరోగ్యవంతంగా తరవుతారని తల్లితండ్రులకు సూచించారు. జిల్లాలో మరియు రాష్ట్రంలో లోప పోషణతో ఉన్నట్లుగా గుర్తించిన శిశువులను తప్పనిసరిగా సాధారణ స్థాయికి వచ్చేలా చొరవ చూపాలని ఐసి డి ఎస్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ములుగు కలెక్టర్ టి ఎస్ దివాకర, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, మండల ప్రత్యేక అధికారి తుల రవి, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, ఐసిడిఎస్ సిడిపిఓ లు ప్రేమలత, మల్లీశ్వరి, ముత్తమ్మ, ఏటూరునాగారం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది ఇమ్మాన్యుయెల్, శ్రావణి, వీరేంద్ర, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఒక కుటుంబం ఒక కార్డు లక్ష్యం గా డిజిటల్ కార్డులు

**రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**

**పైలెట్ ప్రాజెక్ట్ సర్వే ను దేశాయిపేట లో ప్రారంభించిన మంత్రి**



వరంగల్, అక్టోబర్ 03, మేజర్ న్యూస్: ఒక కుటుంబం ఒక కార్డు లక్ష్యం గా డిజిటల్ కార్డులను అందజేయనున్నట్లు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు.గురువారం వరంగల్ నగర పరిధి 12 వ డివిజన్ దేశాయి పేట లో మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యం లో రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ గా చేపడుతున్న డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే ను మంత్రి అధికారికంగా జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భం గా బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో మంత్రి ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపద్యం లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేసే కార్యక్రమంలో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అందులో భాగంగా 200 వందల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ తో పాటు 500 లకే గ్యాస్ సిలిండర్లను అందజేయడం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 నుండి 10 లక్షల పెంచడం, రైతులకు రుణమాఫీ చేయడం, ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించే క్రమంలో రేషన్ కార్డుల కోసం ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యామిలీ యూనిట్ గా కార్డు అందజేయాలని సంకల్పించి సంబంధిత కుటుంబం యొక్క డేటా అంత ఆ కార్డులో నిక్షిప్తమై ఉండేలా, దేశ స్థాయిలో ఆధార్ కార్డు కు ఎంతటి ప్రాముఖ్యం ఉందో అదే స్థాయిలో ఫ్యామిలీ కార్డు పనిచేసేలా ఎక్కడి నుండైనా ఈ కార్డు పనిచేసేలా రూపొందించడం జరుగుతుందని అన్నారు.కార్డును రాష్ట్ర వ్యాప్తంగా ప్రయోగాత్మకంగా గురువారం నుండి సర్వే ప్రారంభించడం జరుగుతున్నదని అందుకుగాను వరంగల్ లో రెండు డివిజన్లను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకొని దేశాయిపేటలో ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. మరణించిన వారి పేర్లను తొలగించడం, కొత్తగా కుటుంబంలో చేరిన వారి పేర్లను నమోదు చేయడం, ఉమ్మడి కుటుంబంలో వివాహాలు జరిగిన వారికి కుటుంబాల వారిగా కార్డులను అందజేయడం జరుగుతుందని, ప్రస్తుతం అందజేసే డిజిటల్ కార్డులో మహిళలను కుటుంబ యజమానిగా పేర్కొనడం జరుగుతుందని, గత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సూచించినట్లుగా మహిళలకు భరోసా అందించడానికి వారిని యజమానులుగా పేర్కొనడం జరుగుతుందని, అదే పంథా ను ప్రభుత్వం కొనసాగిస్తుందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆదేశం మేరకు ప్రయోగాత్మకంగా పైలెట్ ప్రాజెక్ట్ లో భాగం గా సర్వే చేపట్టడానికి జిల్లా కలెక్టర్ ఉద్యోగులు సిబ్బందిని బృందాలుగా ఏర్పాటు చేసి సర్వే నిర్వహింప చేస్తారని ఇందులో ఏమైనా లోపాలు ఉంటే గుర్తించి సరిచేయడానికి పైలెట్ ప్రాజెక్ట్ కింద తీసుకోవడం జరిగిందని, పైలెట్ ప్రాజెక్ట్ సర్వే నిర్వహణకు డివిజన్ నుండి డేటా



పంపించిన క్రమం లో 150 గృహాలను సర్వే చేయడానికి ప్రభుత్వం నుండి ఆమోదం లభించిందని పైలెట్ ప్రాజెక్ట్ అనంతరం అన్ని గృహాల్లో సర్వే నిర్వహించి డిజిటల్ ఫ్యామిలీ కార్డులు అందజేస్తామని మంత్రి తెలిపారు. డిజిటల్ కార్డులు ఇప్పిస్తామని, ప్రజల వద్దకు వచ్చే మధ్య దళారులను నమ్మవద్దని, సర్వే నిర్వహణ కార్డుల అందజేత నిష్పక్షపాతంగా పారదర్శకం గా జరుగుతుందని ఇట్టి అద్భుతమైన ప్రాజెక్టుకు రూపు కల్పన చేసిన ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు ఇచ్చిందని, వాటికి నిరుపేదలకు అందేలా చూస్తామని, డబుల్ బెడ్ రూమ్ లకు మరమత్తులు చేసి నిరుపేదలకు అందజేస్తామని, తప్పుడు హామీలు ఇచ్చే వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, విద్య , వైద్యం అభివృద్ధి సంక్షేమమే ఎజెండా గా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి పునరుద్ఘాటించారు.నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిజిటల్ ఫ్యామిలీ కార్డులను అందించడానికి ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం సంతోషదాయకమని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ దారిద్ర్య రేఖ కు దిగువన, దారిద్ర్య రేఖ కు ఎగువ తో సంబంధం లేకుండా ఒక కుటుంబానికి ఒక గుర్తింపు కార్డు అందజేయడానికి పైలట్ గా 12వ డివిజన్ ను ఎంచుకోవడం జరిగిందని,



ఈనెల 3 నుండి 7 వరకు సర్వే కొనసాగుతుందని తెలిపారు. ఇక్కడ సుమారుగా 3 వేల కుటుంబాలు ఉన్నాయని అందులో నుండి 150 నందిని ఎంపిక చేసి సర్వే నిర్వహించడం జరుగుతుందని , ఇందులో మరణించిన వారు ఉంటే వారి సమాచారాన్ని తొలగించడం కొత్తగా ఎవరైనా చేరితే సమాచారాన్ని నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.అనంతరం ఇంటింటి సర్వేలో పాల్గొని మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ, డిజిటల్ కార్డు పై నగర ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి, డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి, కార్పొరేటర్లు కావేటి కవిత, బస్వరాజు కుమారస్వామి, సురేష్ జోషి, పుర్ఖాన్ టి పి ఆర్ ఓ కోలా రాజేష్ కుమార్ తహసీల్దార్ ఇక్బాల్ టి ఎం సి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

---

# దశదినకర్మకు హాజరైన సత్యపాల్ రెడ్డి



శాయంపేట, అక్టోబర్ 03,( సూర్య న్యూస్ ) : మండలంలోని మైలారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన దూదిపాల ఆదిరెడ్డి దశదిన కర్మ కు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. అయన వెంట మండల బిజెపి నాయకులు రాయరాకుల మొగిలి,నరహరిశెట్టి రామకృష్ణ, గంగుల రమణారెడ్డి,తదితరులున్నారు.

# కళాక్షేత్రం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి

**కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి**

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 03, మేజర్ న్యూస్: కళాక్షేత్రం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కళాక్షేత్రాన్ని వైస్ చైర్మన్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. ఈ సందర్భం గా కళా క్షేత్రం లోగల ఆడిటోరియం లో సిల్వర్ స్క్రీన్ పై డాక్యుమెంటరీని ఇరువురు వీక్షించి ప్రసార సమయం లో వీడియో లో ఆడియో లో ఎలాంటి ఆటంకాలు





లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. కాళోజీ జీవిత ఘటనలు తెలిపే ఫోటో గ్యాలరీని పరిశీలించారు. ఈ సందర్భం గా చైర్మన్ ఇనగాల మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న చిన్న చిన్న పనులను వెంటనే పూర్తి చేసి ప్రారంభానికి సన్నద్ధం గా తీర్చిదిద్దాలని అన్నారు. కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి, హెచ్ఓ రమేష్, ఏఈ లు రాగి శ్రీకాంత్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.